నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 29, ఆగష్టు 2024 — 16 పేజీలు

ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలి

లోలో...

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

మిర్యాలగూడ, ప్రభాతివార్త

రోగులకు మెరుగైన నాణ్యమైన

16 లో..

పెరటి కోళ్ల పెంపకానికి కార్యాచరణ

యూనిట్ల లక్ష్యాలు కేటాయింపు

కొనసాగుతున్న లబ్ధిదారుల ఎంపిక

మహిళా సమాఖ్యలకు పెరటి కోళ్ల పెంపకం బాధ్యత

మహిళలకు అవగాహన సమావేశాల నిర్వహణ

ప్రభాతవార్త, సూర్యాపేట:

స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వము అనేక చర్యలను తీసుకుంటుంది. మధ్యాహ్న భోజన పథకం అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టే బాధ్యత, ఎస్ఎంసి కమిటీల్లో ప్రాధా న్యతతో పాటు పలు అంశాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు సముచిత సానథణం కల్పిస్తున్నారు. సదరు సంఘాల అభివృద్ధికి రుణాలనఉ అందజేస్తూ స్వయం ఉపాధి పథకాల అమలుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. మహిళా సంఘాలఉ కూడా ప్రభుత్వము ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందుతున్నారు. పలు పథకాల కింద రుణాలను తీసుకొని వ్యాపారాలను చేస్తూ ఆర్థిక పరిపుషిన సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెరటి కోళ్ల పెంపకం బాధ్యతలు మహిళా సంఘాలకు అప్ప గించాలని ప్రభుత్వము భావిస్తుంది. పెరటి కోళ్ల పెంపకం రోజురోజుకు తగ్గుతుంది. పెరటి కోళ్ల పెంపకంతో ప్రయోజనాలు ఉండడంతో ప్రభుత్వము మహిళా సంఘాలను ప్రోత్స హిస్తుంది. కోడి మాంసము, గుడ్లకు డిమాండ్ ఉంది. వీటిని తినే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఈ క్రమంలో పెరటి కోళ్ల పెంకము అవసరం. నాటు కోళ్ల పెంపకం చేపటిన ఆదాయ వనరులను పెంచేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లాకు యూనిట్లను కేటాయించారు. ఏఏ జిల్లాలో ఎన్ని యూనిట్లు లక్ష్యంగా పెరటి కోళ్ల పెంపకము చేపట్టాలో నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు పెరటి కోళ్ల పెంపకాన్ని

సూర్యాపేట జిల్లాలో 17,454 మహిళా సంఘాలు ఉండగా 1,81,403 మంది సభ్యులు ఉన్నారు. నల్గొండ జిల్లాలో 26,182 సంఘాలు ఉండగా 2,96,017 మంది సభ్యులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 14,841 సంఘాలు ఉండగా 1,55,786 మంది సభ్యులు ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉండగా 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. అన్నిచోట్ల పెరటి కోళ్ల పెంపకము చేసేందుకు అధికారులు కార్యాచరణను రూపొందించారు. ఆయా జిల్లాలకు స్వయం సూహాయక సంఘాల ప్రకారము యూనిట్లను కేటాయించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. గ్రామాల్లో అధికారులు మహిళలకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పెరటి కోళ్ల పెంపక ప్రాధాన్యతను తెలియజేస్తున్నారు. 50 యూనిట్లకు ఒక్కొక్కటి రూ.855 చొప్పున రూ.4,250, కోళ్ల గూడుకు రూ.5,000, మేత, ఇతర ఖర్చులకు రూ.3వేలు, మొత్తంగా రూ.12,500 ఇవ్వనున్నారు. 100 యూనిట్లకు ఒక్కొక్కటి రూ.85 చొప్పున రూ.8,500 కోళ్ల గూడుకు రూ.7,500, మేత, ఇతర ఖర్చులకు రూ.6,000 మొత్తంగా రూ.22వేలు ఇవ్వనున్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తవగానే కేటాయించిన యూనిట్ల లక్ష్యం ప్రకారము పెరటి కోళ్ల పెంపకం

2 లో..

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్‌షాపులు

పల్లెల్లో బార్లును తలపిస్తున్న మద్యం దుకాణాలు

పచ్చని సంసారంలో చిచ్చు పెడుతున్న బెల్ట్‌షాపులు

మామూళ్ల మత్తులో జోగుతున్న ఆబ్కారీ శాఖ

భువనగిరి, ప్రభాతవార్త :

మామూళ్ల మత్తులో ఆబ్కారీ శాఖ జోగుతుంది. యాదాద్రి జిల్లాలో మద్యం ఏరులై పారుతోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా నిర్వహకులు గల్లీకో బెల్ట్‌షాపును ప్రోత్స హిస్తూ అందిన కాడికి దోచు కుంటు న్నారన్న ఆరోపణలు లేకపోలేదు. మద్యం విక్రయాలకు ప్రభుత్వ అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో వైన్ షాపు నిర్వహకులు ఇష్టరీతిగా వ్యవహ రిస్తుండడంతో ఒక్కొక్క వైన్‌షాపు పరిధిలో నుమారుగా 150బెల్ట్ షాపులు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. తమ టార్గెట్‌లను చేరు కునేందుకు పల్లెల్లో బెల్ట్ షాపులను ప్రోత్స హిస్తున్నారు. అక్రమంగా మద్యం అమ్మకం సాగించేలా వైన్ షాపులు నిర్వహకులు బెల్ట్‌షాపు నిర్వ హకులను ప్రోత్స హించడంతో

క్రీడలపై కొరవడిన ఆసక్తి

2 వ పే జీ లో..

- చదువుకే పరిమితం
- వ్యాయామ ఉపాధ్యాయుల కొరత
- విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడా తరగతులు
- ఆటలాడేందుకు సమయమేది అంటున్న విద్యార్థులు

ప్రభాతవార్త, సూర్యాపేట:

విద్యార్థి దశలోనే క్రీడల్లో రాణిస్తే, పెంపొందించుకుంటే అంత ర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయికి ఎదగవచ్చు. ప్రభుత్వాలు కూడా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటుంది. చదువులోనే సమయాన్ని వెచ్చిస్తున్న విద్యార్థులు క్రీడలపట్ల అంతగా ఆసక్తి చూపటం లేదు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అంతగా వినియోగించుకోవడం లేదు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ విద్యార్థులు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదు. పాఠశాలల్లో సరిపడా ఆట స్థలాలు లేకపోవడం, వ్యాయామ ఉపాధ్యాయులు కూడా సరిపడా లేకపోవడంతో విద్యార్థులు క్రీడల్లో

మామూళ్ళ మత్తులో జోగుతున్న ఆబ్కారీ శాఖ

మొదటి పేజీ తరువాయి

పాటు మద్యం బాటిళ్ళపై ఉన్నఎంఆర్పీ రేట్లను అధిగ మిస్తూ ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా వైన్‌షాపు నిర్వహకులు తమ టార్గెట్లను చేరుకునేందుకు దొడ్డి దారిన బెల్ట్‌షాపులను ప్రోత్సహిస్తుండడంతో ఎక్సైజ్ శాఖ నెలవారీ మామూళ్ళను ముక్కు పిండి షాపుల నిర్వహకుల నుంచి పెద్ద మొత్తంలో గుంజుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూకావాల్సినంత మద్యం మంచినీళ్ళలా దొరుకుతుంది. వైన్స్, బార్ షాపుల్లో సమయ ప్రకారం మద్యం లభిస్తుండగా బెల్ట్‌షాపుల్లో మాత్రం 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఎప్పుడంటే .. అప్పుడు ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్‌షాపులో మాదిరిగా ఇళ్ళల్లోనే లభ్యమవుతుంది. కిలోమీటర్ల మేర దూరంలోకి వైన్‌షాపులకు వెళ్ళాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువ ఇస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతుండడంతో కొంతమంది అమాయక ప్రజలు మద్యానికి బానిసై పచ్చని సంసారాల్లో చిచ్చుపెట్టుకోవాల్సిన దుస్థితి గ్రామీణ ప్రాంతాల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో గత నాలుగేళ్ళ క్రితం 17 మండలాల్లో ఆరు మున్సిపాలిటీలో 69 మద్యం దుకాణాలు ఉంటే గత సంవత్సరం వాటి సంఖ్యను 82కు పెరిగింది. గత సంవత్సరం ఆగష్టు 21న 2023-2025 సంవత్సరాలకు సంబంధించిన మద్యం దుకాణాల కేటాయింపులకు ధరఖాస్తు స్వీకరించింది. ఈ 82 షాపుల కేటాయింపులకు సుమారు 3970 మంది ధరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కొక్క ధరఖాస్తుదారుడు రూ.2లక్షల చొప్పున డీడీలు తీసి కోట్లు, లైసెన్స్ ఫీజుల రూపకంగా రూ.44.90 కోట్లు నిధులు ప్రభుత్వానికి ఆదాయం చేకూరినట్లు అయింది. గత సంవత్సరం డిశంబర్ 1 నుంచి షాపులు దక్కించుకున్న వైన్‌షాపు నిర్వహకులు డిశంబర్ 2025 వరకు వైన్‌షాపులను నిర్వహించనున్నారు. ప్రధానంగా జిల్లాలోని అడ్డగూడూరు, మోత్కూరు, వలిగొండ, రామన్నపేట, ఆలేరు, భువనగిరి, మోటకొండూర్, బొమ్మలరామారం తదితర మండలాల పరిధిలోని గ్రామాల్లో బెల్ట్‌షాపులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఈ గ్రామంలో చూసిన ఐదు నుంచి పది బెల్ట్‌షాపులు కొనసాగుతున్నాయి. వాటర్ బాటిల్‌కు రూ.20, ఆఫ్ బాటిల్‌కు రూ.40, ఫుల్‌బాటిల్‌కు రూ.80 చొప్పున బెల్ట్‌షాపు నిర్వహకులు మద్యం ప్రియులు నుంచి అదనంగా వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇవన్నీ ఎక్సైజ్ శాఖ అధికారులకు కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయని స్థానికమహిళలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇదిలా ఉండగా పచ్చని పల్లెల్లో చిచ్చు పెడుతున్న బెల్ట్‌షాపులను నిరోధించడానికి మనుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడంలో అక్కడి స్థానిక ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెలవారీగా ఎక్సైజ్ శాఖ అధికారులుమామూళ్ళు ఇవ్వడంతో వైన్‌షాపు నిర్వహకులు ఎలాంటి జాప్యం చేసినా సదరు షాపులపై జిల్లా స్థాయిలో స్క్వార్డ్ బృందాలచే దాడులు చేయించడం పరిపాటిగా మారుతుందని పేరువెల్లడించడానికి నిరాకరించిన ఒక వైన్‌షాపు నిర్వహకుడు తన ఆవేదన వెలుబుచ్చాడు. కాగా గ్రామాల్లో నిబంధనలను విస్మరిస్తూ కొనసాగుతున్న బెల్ట్‌షాపులను నియంత్రించాల్సిన సంబంధిత శాఖ అధికారులు మామూళ్ళ మత్తులో తూగుతూ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రమైన భువనగిరి మండలంలో ఏ గ్రామంలో చూసినా, ఏ గల్లీలో చూసిన బెల్ట్‌షాపుల దుకాణాలే దర్శనమిస్తుండడం గమనార్హం. ఇదిలా ఉండగా ప్రస్తుతం జిల్లాలో ఆలేరు, భువనగిరి, మోత్కూరు, రామన్నపేట ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌ల పరిధిలో 82 వైన్ షాపులు కొనసాగుతున్నాయి. ప్రతి నెల ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతి వైన్ షాపు నుంచి నెలవారీ మామూళ్ళను వసూలు చేయడానికి ప్రత్యేక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నరన్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా మామూళ్ళ మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మేలుకుని నిత్యం గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యాన్ని నిరోధించడానికి బెల్ట్‌షాపులపై ఏ మేరకు కొరడా జలిపిస్తారో వేచిచూడాల్సిందే.

క్రీడలపై కొరవడిన ఆసక్తి

మొదటి పేజీ తరువాయి

వెనుకబడిపోతున్నారు. పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు గాను వ్యాయామ పిరియడును కేటా యించారు. సదరు పీరియడ్‌లో విద్యార్థులకు క్రీడలను నేర్పించాలి. వివిధ క్రీడలను వ్యాయామ ఉపాధ్యాయులు ప్రాక్టీస్ చేయించాలి. సరైన క్రీడాస్థలాలలు లేకపోవడంతో విద్యార్థులను క్రీడల్లో వెనుక బడేటట్లు చేస్తుంది. ప్రతిరోజు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గంటసేపు క్రీడలను నిర్వహించేందుకు గాను ప్రత్యేక పిరియడు నిర్ణయించారు. తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,210 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 5,215 ప్రైవేటు పాఠశాలలు ఉండగా లక్షల సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు మాత్రం తక్కువ సంఖ్యలో ఉండడంతో విద్యార్థులు క్రీడల్లో వెనుకబడి పోతున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఆట స్థలాలు సరిగా లేవు. దీంతో విద్యార్థులు క్రీడల పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదు. బాల్యంలో ఆటలు ఆడితేనే ఆరోగ్యంగా ఉంటారు. నల్గొండ జిల్లాలో 1483 ప్రభుత్వ పాఠశాలు, సూర్యాపేట జిల్లాలో 1266 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 729 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలకు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వ్యాయామ ఉపాధ్యాయులు లేరు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 5,215 ప్రైవేటు పాఠశాలలు ఉండగా 3,782 పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవు. ఈ క్రమంలో విద్యార్థులు క్రీడల్లో రాణించటం ఎంత మేరకు సాధ్యపడుతుందో అర్థం అవుతుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యకు పరిమితమైన విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించలేకపోతున్నారు. చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాల్సిన విద్యార్థులు పలు కారణాలతో క్రీడల్లో రాణించలేకపోతున్నారు. వ్యాయామ విద్యకు ప్రభుత్వము పెద్దపీట వేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. ముఖ్యమైన రోజుల్లోనే క్రీడలను నిర్వహిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నప్పుడు ప్రాక్టీస్ చేయడం తప్ప మిగిలిన రోజుల్లో క్రీడలపై శ్రద్ధ చూపకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. గ్రామాల్లో గత ప్రభుత్వము ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. సరైన నిర్వహణ లేక క్రీడాకారులు ఉపయోగించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి.

వినియోగదారులకు మెరుగైన సేవలే మా లక్ష్యం: మేరెడ్డి

మిర్యాలగూడ, అగస్టు 28 ప్రభాతవార్త

వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించడమే మా లక్ష్యమని మేరెడ్డి హోండా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ మేరెడ్డిరాహుల్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా షోరూమ్ అధ్వర్యంలో స్మార్ట్ వర్క్‌షాప్, సర్వీస్‌సెంటర్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధునిక సాంకేతికతతో, నూతన ఆవిష్కరణలతో హోండా యాజమాన్యం అందిస్తున్న వివిధ రకాల ద్విచక్రవాహనాలజీవితకాలం పెంచడంతో పాటు, ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా పరిసర ప్రాంతాల వినియోగదారుల సౌకార్యార్థం స్మార్ట్‌వర్క్‌షాప్, సర్వీస్,సెంటర్ వారికి అందుబాటులో ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి హరీష్, జనరల్ మేనేజర్ సతీష్, సర్వీస్ మేనేజర్ నాగరాజు,తరుణ్‌రెడ్డి, సిబ్బంది తది తరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

..ఎంపిడివో సునీత

మాతనకల్,28ఆగష్టు,ప్రభాతవార్త:

గ్రామాలలో వీధులతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడివో సునీత అన్నారు.బుధవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలను,వీధులను పరిశీలించి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ,సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండా లన్నారు. అనంతరం గ్రామాలలో దోమల మందు,బ్లీచింగ్ పౌడర్‌ను గ్రామ సిబ్బందిచే స్ప్రే చేయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపివో శశికళ,పంచాయతీ కార్యదర్శులు అనిల్,మధు,వినోద,గ్రామ సిబ్బంది ,గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై

యువతకు అవగాహన

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఎస్ఐ జి.సైదులు ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, దొంగల పట్ల, గంజాయి వాడకంతో జరిగే నష్టాలను, అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి.సైదఉలు మాట్లాడుతూ.. యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో గంజాయి వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని, ట్రాఫిక్ నియమాలు పాటించా లని, యువతే కాదు ప్రతి ఒక్కరు ఎదో ఒక సందర్భంలో మోసా నికి గురి అవుతున్నారన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా తారసా పడి నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు, వివిధ సంఘ నాయకులు, యువతి, యువకులు పాల్గొన్నారు.

జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి

- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

కొత్తగూడెం, అగస్టు 28 - ప్రభాతవార్త:

జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మంగళవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ఉద్యోగుల క్రీడా పోటీల సందర్భంగా ఆయన హాజరై చెస్, టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధునాతన క్రీడా పరికరాలను సమకూర్చడమే కాకుండా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్వయంగా పీడీ టీచర్‌ను అయినందున క్రీడల పట్ల తనకు ఎంతో విశ్వాసం ఉంటుందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని క్రీడాకారులను ఉద్యోగులను నిరంతరం ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు జరగనున్న ఉద్యోగుల క్రీడా పోటీల్లో పాల్గొనే అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

గుండాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మృతి

గుండాల ప్రభాతవార్త:

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సౌమ్యుడు, మృదు స్వభావి, ఆత్మీయులు, నిగర్వి మంచి మనిషి ఎంతోమందికి జనగాం ఏకశిలా బిఈడీ కాలేజీలో సైకాలజీ బోధించిన సురేష్ కుమార్ గుండాలలో మోడల్ స్కూల్ ప్రారంభించిన నాటి నేటి వరకు విద్యార్థుల క్రమశిక్షణలో, విద్యార్థుల పట్ల ర్యాంకులు సాధించడంలో ఎంతో కృషి చేసి మండలంలో ప్రజా ప్రతినిధుల, విద్యార్థుల తల్లి దండ్రుల ఆదరాభిమానాలు చూర గొన్నారు. మోడల్ స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసు కున్న అనేక మంది విద్యా ర్థులు సురేష్ కుమార్ ప్రేరణతో నేడు ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు బంగారు భవి ష్యత్తు తీర్చిదిద్దారని పలువురు మండల స్థాయి మేధావులు కొని యాడుతున్నారు.

వ్యాధి నిరోధక టీకాలను విధిగా వేయించాలి

: జిల్లా ఇమినైజేషన్ అధికారి డా॥కె.రామకృష్ణ

బీబీనగర్, ఆగస్టు 28 ప్రభాతవార్త

చిన్నారులకు వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా ఇచ్చించాలని జిల్లా ఇమినైజేషన్ అధికారి డా॥కె.రామకృష్ణ తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. అలాగే వ్యాక్సిన్ వివరాలు, వ్యాక్సిన్ నిల్వల గురించి ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు. ఫార్మసిస్టుకు పలు సూచనలు చేశారు. అనంతరం పిహెచ్‌సి పరిధిలోని రాఘవాపురం సబ్ సెంటర్‌ను సందర్శించి ఇమ్యూనైజేషన్ పనితీరును పరిశీలించారు. అలాగే సమీపంలోని అంగన్‌వాడి కేంద్రంను సందర్శించి రక్తహీనత, పౌష్టికాహార లోపం, గర్భిణీ మహిళలకు పలు రకాల సూచనలు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సుఖ ప్రసవం కోసం తర్పీదైనా, నైపుణ్యం కలిగిన గైనకాలజిస్ట్‌లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అలాగే వివిధ రకాల వ్యాక్సిన్‌లపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. వైద్య సేవలను మరింతగా విస్తరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వాతావరణంలో చోటు చేసుకున్న

మార్పుల ఫలితంగా జ్వర కేసులు ఎక్కువ మొత్తంలో నమోదవుతున్న తరుణంలో సిబ్బంది జ్వర సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలనా ్నరు. తమ పిల్లలకు తప్పని సరిగ్గా టీకాలు వేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంబంధిత సిబ్బందికి ఆదేదించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డా॥మౌనిక, పిహెచ్ఎన్ ఆరోగ్యమ్మ, ఎఎన్ఎంలు సరోజ, ఉష, ఆశాలు, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహా అవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త.ఆగస్టు 28:

అనుముల మండలం పీర్లగడ్డతండాకు చెందిన క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ దేపావత్ లచ్చిరాంనాయక్ ప్రథమ వర్థంతి సందర్భంగా బుదవారం ఏర్పాటు చేసిన విగ్రహా అవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు నాయక్, ఉమ్మడి అనుముల మండలం మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ సంధ్యరాముానాయక్, మనాది పురుషోత్తం, హాలియా పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్‌రెడ్డి, తండావాసులు నాగేందర్‌నాయక్, సర్దార్‌నాయక్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

షరతులు లేకండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

: సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

చౌటుప్పల్, ఆగస్టు 28 ప్రభాతవార్త రాష్ట్రంలో రైతులందరికి ఎలాంటి షరతులు విధించకుండా రూ.2 లక్షల వరకు రుణమాణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, ఆర్థిక భారాన్ని తగ్గించుకునే విధంగా కనబడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ కొందరికే అందడంతో ప్రజాగ్రహానికి గురైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రుణమాఫీ విషయంలో బ్యాంకర్లు రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, దుబ్బాక భాస్కర్, పగిళ్ల మోహన్‌రెడ్డి, సంజీవ, ఉడత రామలింగం, కొండూరి వెంకటేశం, బద్దుల సుధాకర్ యాదవ్, నేనావత్ రవి తదితరులున్నారు.

అనుముల మండలంలో గ్రామాల వారిగా రుణమాఫీ సర్వే ప్రారంభం

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 28:

అనుముల మండలంలో గ్రామాల వారిగా రుణమాఫీ సర్వేను బుధవారం అనుముల మండలం శ్రీనాధపురం గ్రామంలో నిర్వహించ నున్నట్లు మండల వ్యవసాయాధికారి సరిత తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో 18 కుటుంబాలకు సర్వే నిర్వహించి నట్లు తెలిపారు. అదే విధంగా 29వ తేదీన ముక్కమాల, 30న అనుముల, 31న పులి మామిడి, సెప్టెంబర్ 2వ తేదీన కొత్తపల్లి, 3వ తేదీన పేరూరు, మదారిగూడెం, కొరివేనిగూడెం, 4వ తేదీన పాలెం, 5వ తేదీన అన్నారం, తిమ్మాపురం, 9వ తేదీన కె.కె. కాల్వ ఇబ్రహీంపేట, 11న పుల్లారెడ్డిగూడెం, పీర్లగడ్డ, 12న రామడుగు, 13న వి.టి.పాలెం, 18న అంబట్‌పల్లి, 19న హజారీగూడెం, నాయుడుపాలెం, 20న మారేపల్లి 21న యాచారం, 23న చల్మారెడ్డి గూడెం, కొట్టాల, 24న కొసలమర్రి, 25వ తేదీన కుపాస్‌పల్లి గ్రామాల్లో రుణమాఫీ కానీ వారి కుటుంబ సర్వేలను నిర్వహించన్నుట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును తవ్వేసి కంకర పోశారు కొత్తది వేయడం మరిచారు

ప్రతిరోజు ఈరోడ్డు మార్గాన ఇబ్బందులు పడుతున్నామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాచారం గ్రామ ప్రజలు

దేవరకొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త: కొత్త రోడ్డు కోసం ఉన్న రోడ్డును సదరు గుత్తేదారు తవ్వి, కంకరపోసి వదిలేశారు. సంవత్సరం గడుస్తున్నా రోడ్డు పనులు పూర్తి కాలేదు. రోజు రాకపోకలు కొనసాగించే స్థానికులు ప్రమాదాల బారిన పడుతూ రోడ్డు వెయ్యండి అంటూ మండలంలోని కాచారం గ్రామ ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. గ్రామానికి వేరే మార్గం లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాటికొల్ వెళ్ళే రోడ్డు నుంచి కాచారం వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర కంకర పోసి వదిలేయడంతో నడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నిత్య అవసరాల కోసం దేవరకొండకు వెళ్ళాలంటే ఇదే ప్రధాన దారి అని, ఈ రోడ్డుపై ప్రయాణించిన చాలామంది ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితులలో రోడ్డు గుండా ప్రయాణించాలంటే నరకం చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈరోడ్డును సంవత్సరం గడుస్తున్న ఎవరు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంకరతో పాటు రోడ్డు గుంతల మయంగా మారి నీటి కుంటులను తలపిస్తున్నాయి. దీంతో చాలామంది గ్రామ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పట్టించుకొని వెంటనే రోడ్డు పనులు పూర్తిచేసే దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానా

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలంలో గతంలో నాటు సారాయి తయారీ, అమ్మకం విషయంలో తహశీల్దార్ ముందు బైండోవర్ అయిన వారు చట్టాన్ని ఉల్లంఘించి తిరిగి నాటు సారాయి తయారీకి పాల్పడిన పొర్లగడ్డతండాకు చెందిన ఉదావత్ హాస్లీ అనే మహిళపై తహశీల్దార్ విధించిన రూ.50 వేల జరిమానాను బుధవారం వసూల్ చేసినట్లు రామన్నపేట ఎక్సైజ్ ఇన్స్ పెక్టర్ ఆర్.బాలోజి నాయక్ తెలిపారు.

పీపల్‌పహాడ్‌లో దివీస్ నోటు పుస్తకాల పంపిణీ

చౌటుప్పల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివీస్ యాజమాన్యం రూ.4,14 లక్షలతో సమకూర్చిన నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, సైండిల్స్‌ను బుధవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.గీతారెడ్డి విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎం.అనిత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సాగర్, కారోబార్ దానయ్య, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

సర్వీసుల క్రమబద్ధీకరణ చేయాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త

దశాబ్దానికి పైగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన మహాత్మాగాంధి విశ్వ విద్యాలయంలో పని చేస్తున్న అధ్యాపకుల సేవలను గుర్తించి అరహత కలిగిన వారిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.బుధవారం ఈ మేరకు విశ్వవిద్యాలయంలో నిరసన చేపట్టారు.తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామచంద్రుడు, దండ రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి,మచ్చేందర్,రమేష్‌తదితరఅధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలకు కాంగ్రెస్ పాలన పట్ల విరక్తి

-అసంధర్భ ప్రేలాపనలను మాని సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టండి

కోదాడ ప్రభాతవార్త: అమలుకాని హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలోనే ఇచ్చిన హామీలనఉ అమలు చేయలేక చేష్టలుడిగి చేతఉలఉ ఎత్తివేసిందని, అందుకే అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పాలన పట్ల విరక్తి కలిగిందని కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవవారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఉత్తం కుమార్ రెడ్డి, నాగేశ్వరరావులను రైతులు ప్రజలు నిలదీసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. హైడ్రాను తాము స్వాగతిస్తున్నామని అయితే ప్రతిపక్షాలే టార్గెట్‌గా దుశ్చర్యలు ఉంటే ఊరుకోబోమన్నారు. ఈ సమావవేశంలో చిలుకూరు, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు జానకి రామాచారి, భూపాల్ రెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పైడిమరి సత్యబాబు, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.నయీమ్ అష్టల్, వెంపటి నాగమణి, క్లైకోల వెంకట్, రాంబాబు, మాదాల ఉపేందర్, ఎస్‌కే.అబ్బు బోసు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

-పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్‌లను విడుదల చేయాలి

కోదాడ ప్రభాతవార్త: ఫీజు రీయింబర్స్మెంట్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు గురుకులాలు పెంచాలని నిరుద్యోగ యువతకు ఉపాధి రుణాలు కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీసీ నాయకులు బుధవవారం రాష్ట్ర సచివాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ అగ్రవర్ణాలలోని పేద విద్యార్థుల (ఈబీసీ) పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్‌ను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పచ్చిపాల రామకృష్ణ యాదవ్,గాలి శ్రీనివాస్‌నాయుడు,పోలంపల్లి సుధాకర్ గౌడ్‌లు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా గొప్ప దానం రక్త దానం

కోదాడ ప్రభాతవార్త:

అనన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం, రక్తదానం చేయండి మరియోకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు. బుధవారం స్థానిక కార్తికేయ హాస్పిటల్‌లో ఆజాద్ నగర్‌కు చెందిన కోట సిరికి అత్యవసర ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ బ్లడ్ అవసరం అని తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన మున్సిపల్ పరిధిలోని కొమరబండకు చెందిన గుంజ అఖిల్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ.. ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. బ్లడ్ ఇచ్చిన వవారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మునగాల ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంఆ ఉండి నరపభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం అన్నారు. బఉధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్యశాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకొని ఇబ్బందులు పడకుండా ఉండాలన్నారు. నూతన వైదనయశాల భవనాన్ని కూడా అతి త్వరలో ప్రారంభోత్సవం చేసి వైద్యశాల నందు సిబ్బంది సంఖ్యను పెంచి మండల ప్రజలకు వైద్య సేవలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక వైద్యశాల డాక్టర్ రవీందర్, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మునగాల ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం నాగేపల్లి నగేష్ అన్నారు. బుధవవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మునగాల నడిగూడెం మోతే మండలాల ఇందిరా మహిళా శక్తి పథకం లబ్ధిదారులైన మహిళలకు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకంలో భాగంఆ ఇప్పటికే గేదెలను సాదుతూ వాటిపై ఆదాయాన్ని సమకూర్చుకుంటున్న ద్వాక్రా, పొదుపు సంఘంలో సభ్యురాలుగా ఉన్న మహిళలని గుంర్తించి ఒక గేద ఉన్న మహిళకు అదనంగా మరొక గేదెని కొనుగతోలు చేసేందుకు అవకాశం ఇస్తూ శ్రీనిధి నుండి వారికి ఒక గేదె కొనుగోలు కోసం 93270 రుణం ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి రుణాన్ని సదరు మహిళ 48 నెలల్లో రూ.3548 వాయిదా పద్ధతిలో తిరిగి శ్రీనిధికి చెల్లిస్తూ ఆర్థికంగా మహిళలకు కల్పిసునతన్న మహిళా శక్తి పథకంలో లబ్ధిదారులైన మహిళలు ఎలాంటి గేదెల్ని కొనుగోలు చేయాలి, ఆ గేదలకు ఆరోగ్య పరంగా వచ్చు సమస్యల పట్ల ఎలాంఇ చరనయలు తీసుకోవాలనే పాడిగేదెల సంవరక్షణ మీద డాక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, మమత, అఖిల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునగాల శ్రీనిధి అస్సి స్టెంట్ మేనేజర్‌నాగమణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ముస్తాభైన శ్రీ సాయి భోజనశాల

నడిగూడెం, ఆగస్టు 28, ప్రభాతవార్త: నడిగూడెం సాయిబాబా మందిర ప్రాంగణంలో దాతల దాతృత్వంతో 22 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ సాయి భోజనశాల భవనాన్ని గురువారం దాతల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు సాయి సేవా సమితి ట్రస్టీ అధ్యక్ష కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్యలు తెలిపారు. భోజనశాల, మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి దాతృత్వం చాటుకున్న దాతలు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభోత్స వం సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక అభిషేకం, సాయి సత్స ంగం, దాతలకు సత్కారం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నందున దాతలు సేవా సమితి శాశ్వత సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ఓటరు జాబితాను సవరించాలని వినతి

నడిగూడెం, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కాగిత రామంద్రాపురం గ్రామానికి చెందిన ఓటర్ జాబితాను సవరించాలని కోరుతూ బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలో వార్డుల వారీగా ఉన్న ఓటరు జాబితా అస్తవ్యస్తంగా ఉందని, ఒక వార్డులో నివసిస్తున్న ప్రజల ఓట్లు మరో వార్డు జాబితాలో నమోదై ఉన్నవని తెలియజేశారు. పాత జాబితానే ప్రతి ఎన్నికల్లో కొనసాగిస్తున్నారని, త్వరలో జరిగే పంచాయతీ ఎన్నికల్లోనైనా ఓటర్ జాబితాను సరిచేసే విధంగా కిందిస్థాయి సిబ్బందిని ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు షేక్ జహీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు చక్రాల పిచ్చయ్య, వేముల సాయి, గ్రామస్థులు పాపారావు, రాములు తదితరులు ఉన్నారు.

మండల స్థాయి క్రీడలు ప్రారంభం

నడిగూడెం, ఆగస్టు 28, ప్రభాతవార్త:

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, కోకో సెలక్షన్స్ నిర్వహించారు. ఎస్‌జిఎఫ్ ఆధ్వరనయంలో క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలని ఎస్‌జిఎఫ్ జిలల్లా కార్యదర్శి అజిమ్ బాబా అన్నారు. ప్రభుత్వ పాశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొని నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. పాఠశాల స్థాయిలో క్రీల్లో రాణించినప్పుడే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చు అన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.వాణి మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయా పోటీల్లో మండల స్థాయిలో సెలక్షన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్, కరుణ, వ్యాయామ ఉపాధ్యాయులు సరళాదేవి, మధు, సునీత, సుశీల, సుధా, నాగయ్య, గోవిందరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మిపురం గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన బుదవారం అంగరంగ వైభవంగా చేశారు. గ్రామంలో పిల్లాపాపలు చల్లంగా ఉండాలని మహిళలు మంగళహారతులతో దప్పు చప్పుళ్లతో బయలుదేరి రేణుక ఎల్లమ్మతల్లి దగ్గరికి వెళ్లి మొక్కులను చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాము నూరి సుమన్, కన్నం చిరంజీవి, మామునూరి రమేష్, తొగరు విద్యాసాగర్ గౌడ్, నాగపూరి మల్లయ్య, తొగరు స్వామి, మాజీ సర్పంచ్ బొమ్మగాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త

శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను మండలంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం ఆలయంలో స్వామి వారికి అభిషేకములు, ప్రత్యేక పూజాది కార్యక్రమాలు, ఉంజల సేవ వంటి కైంకర్యాలను భక్తులు అర్చకుల పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో ఆచరించారు. వేడుకల ముగింపు సందర్భంగా బుధవారం ఆలయ ఆవరణలో ఉట్ల కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.భక్తులు శ్రీకృష్ణ నామాలను స్మరిస్తూ కార్యక్రమంలో పాల్గొని హర్షోల్లాసాలతో ఉట్టి కొట్టి ఆనందాన్ని పంచుకున్నారు.కార్యక్రమంలో అర్చకులు కారంపూడి కృష్ణమాచారి,మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, వసునూరి పాండురంగయ్య, మాజి సర్పంచ్ దూదిమెట్ల ప్రవంతి వెంకన్న, ఐతరాజు యాదయ్య, వెంకన్న, రమేష్, పర్రెపాటి యాదగిరి, జెనిగె నాగరాజు, ముంత వెంకన్న, జెనిగె భిక్షం, సత్తి,ముంత రాజు, జెట్టి వెంకన్న , జక్కలి వెంకన్న, లింగా రాములు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామ కమిటీ ఎన్నిక

ఏటూర్‌నాగారం,ఆగస్టు 28,ప్రభాతవార్త:

ఏజెన్సీ కేంద్రంగా గిరిజన గ్రామమైన ఆకులవారి ఘన్‌పూర్‌లో స్థానికంగా ఉండే గిరిజన తెగలు, కోయ, నాయకపోడు, ఎరుకుల, లంబాడీ స్థానిక గిరిజన ప్రజల యొక్క విద్య, వైద్యం, ఉపాధి వంటి ఐటిడి ద్వారా అందే అభివృద్ధి ఫలాలు స్థానిక గిరిజన ప్రజలకు అందే విధంగా బుధవారం నూతన గిరిజన సంఘంను ఎన్నుకోవడం జరిగింది. గిరిజన గ్రామ కమిటీ అధ్యక్షులుగా గండేపల్లి సత్యం, ఉపాధ్యక్షులుగా జగన్నాథం, నాగసాగర్, సునావత్ బలరాం నాయక్, ఈక మహాలక్ష్మి,సుల్తాన్, లావణ్య, ప్రధాన కార్య దర్శులుగా కొప్పుల సరిత, తెల్లం నాగమణి, పలకగంగ, ప్రచార కార్య దర్శులుగా కేసర్తి రమేష్, సునాబాద్, భరత్, జాక రాజు, కోశాధికారిగా గుమ్మడి కళ్యాణ్, పులిసి రాధిక, గౌవర సలహాదారులుగా ఈసం రాంమ్మూర్తి, గండేపల్లి నర్సయ్య, ఈసం రాజు మరియు కమిటీ సభ్యులుగా ఆర్‌కె. సమ్మయ్య, రాణి వేణి రాజు, గంప కిరణ్, సగవత్ కిరణ్, దిగిని నవీన్, దిగిన ప్రవీణ్, గుంటి హరీశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ఏర్పాటు అనంతరం గిరిజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు గండేపల్లి సత్యం మాట్లాడుతూ ఐటిడిఏ కేంద్రంగా గిరిజన గ్రామమైన ఆకులవారి ఘన్‌పురంలో నివసిస్తున్న గిరిజన ప్రజల అభివృద్ధి వైపుగా వెళ్లలేక పోతున్నారని, ఇప్పటి వరకు మా గ్రామంలో గిరిజన ప్రజలకు నాణ్యమైన విద్య, మోడల్ స్కూల్స్‌ల విషయంలో గానీ, పోడు భూముల హక్కు పత్రాలు, రోడ్డు సౌకర్యం, అసైన్మెంట్ పట్టాల విషయంలో గానీ గ్రామ ప్రజలు వెనుకబడి ఉన్నామని అన్నారు. ఐటిడిఏ ద్వారా నిరుపేద గిరిజన ప్రజలకు అందే అభివృద్ధి ఫలాలు అదే విధంగా కృషి చేస్తామని గండేపల్లి సత్యం అన్నారు.

కవితకు బెయిల్ నైతిన విజయం..

పరకాల, ఆగస్టు 28, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ కవితకు బేయిల్ రావడం నైతిక విజయమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటణలో హర్షం వ్యక్తం చేశారు. సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో బెయిల్ మంజూరు చేసి ఊరట కల్పించడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న కవితను ఇతర సామాన్య ఖైదీల మాదిరిగానే చూడటం పట్ల న్యాయస్థానం కూడా తప్పుబట్టిందన్నారు. ఈ కేసులో కవిత కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. మధ్యం పాలసీలో ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ కక్షతో దర్యాప్తు సంస్థలు పెట్టిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆధారాల్లేని కేసులో ఐదు నెలలు జైలులో ఉంచడం బాధాకరని, సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం

– బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి

దేవరకొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త: మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అన్యూహ స్పందన లభించింది. బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. బుధవారం అంకూరి అరుణ నరసింహ దంపతుల ఆర్థిక సహకారంతో పాటు వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ బిజెపి నాయకులతో కలిసి వర్షిత్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల నిరుపేద ప్రజల అనారోగ్యానికి గువరడంతో వారికోసం అంకూరి అరుణ నరసింహ దంపతులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చి వారి ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ పర్యవేక్షణలో అన్ని రకాల వ్యాధి నిర్ధారణ కొరకు పరీక్షలు చేసి చికిత్స అందించడంతో పాటు కావాల్సిన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. 300 మందికి పైగా ప్రజలకు ఉచితంగా చికిత్స అందించారని ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వర్షిత్‌రెడ్డి కోరారు.

ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పెరిక మునికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వినోద్ రాథోడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంభం తిరుపతి, దేవరకొండ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, సహదేవ్, ఎర్ర భిక్షపతి, దర్శనం శ్రీను, యాదగిరి, అంజి, అజయ్, రాము నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీకంఠ మహేశ్వరుని ఆశీస్సులతో అంతా ఎదగాలి

జిల్లా గౌడ సంఘం నాయకులు తండు సైదులుగౌడ్

కట్టంగూర్,ఆగస్టు 28,ప్రభాతవార్త శ్రీకంఠ మహేశ్వరుని స్వామి ఆశీస్సులతో గౌడ కులస్తులంతా అన్నిరంగాల్లో ఎదగాలని జిల్లా గౌడ సంఘం నాయకులు,చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులుగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పరడలో జరిగిన శ్రీకంఠ మహేశ్వరస్వామి సురమాంబదేవి ఆలయ ప్రతిష్ట భూమి పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా తండు సైదులుగౌడ్ మాట్లాడుతూ పరడలో నిర్మించే శ్రీకంఠ మహేశ్వరస్వామి ఆలయానికి తనవంతు సహాయ,సహకారం అందిస్తానని వెల్లడించారు.ఈసందర్భంగా పలువురు తండు సైదులుగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎసిఎస్ డైరెక్టర్ బద్దం శ్రీనివాస్‌గౌడ్,పరడ గ్రామ సొసైటీ అధ్యక్షులు బద్దం రాములుగౌడ్,మాజీ వైస్ ఎంపిపి కొండ యాదయ్యగౌడ్,కల్లుగీత కార్మిక సంఘం నాయకులు సత్తయ్యగౌడ్, గౌడ ఉద్యోగస్తుల సంఘం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి కారంగుల శంకర్‌గౌడ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్‌గౌడ్‌లతోపాటు పెద్దఎత్తున గౌడ కులస్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మహానాయకుడు

నార్కట్‌పల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త

పదవులు, హోదాలు కాదు ముఖ్యం ప్రజల సంక్షేమమే అన్నింటికన్నా ముఖ్యమని నమ్మే మహానాయకుడు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మరో మారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం మండలంలో ఆయన పర్యటన సందర్భంగా నార్కట్‌పల్లి నుండి అమ్మనబోలు వెళుతుండగా మార్గమధ్యంలోని అక్కెనపల్లి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో బైక్ పైన ప్రయాణిస్తున్న ఇ ద్ ద ర్ ు లు గాయాలపలవడం గమనించిన ఆయన హుటాహుటిన ప్రమాదస్థలానికి చేరుకుని క్షతగాత్రులను వెంటనే తన కాన్వాయ్‌లోని వాహనంలో దగ్గరలోని ప్రైవేటు ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.ఆయన సేవా భావం, మానవత్వాన్ని చూసి క్షతగాత్రులు వారి బంధువులు ఉద్వేగానికి గురయి కృతజ్ఞతలు తెలిపారు.పదవి లేనప్పుడు వేముల వీరేశం కరోనా సమయంలో చేసిన సేవలను, విద్యార్థుల చదువు పట్ల ఆయన చూపించే శ్రద్ధను ఇటువంటి సంఘటనలలో ఆయన సేవాగుణాలను కీర్తించారు స్థానికులు.

పలువురిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, ఆగస్టు 28,ప్రభాతవార్త



మండలానికి చెందిన పలువురి వివాహ వేడుకలను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరయ్యారు.ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని మునకుంట్లకు చెందిన గడ్డం నర్సింహ కుమార్తె వివాహానికి, పామన్‌గుండ్లకు చెందిన పంతంగి యాదయ్య కుమారుడి వివాహానికి, దుగినవెల్లికి చెందిన మండల సావిత్రి కుమారుని వివాహానికి, కలిమెరకు చెందిన కటికం రాములుగౌడ్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్, జిల్లా రైతు సమితి మాజీ సభ్యులు పెద్ది యాదగిరిగౌడ్,ఐతగోని నర్సింహ, పిన్నపురెడ్డి మధురెడ్డి, నర్సింహాచారి, ఐతగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో గంజాయి నిర్మూలన

...గంజాయి రహిత సమాజానికి కృషి చేద్దాం

...ఎంపిడివో సుజాత

చింతపల్లి,28ఆగష్టు,ప్రభాతవార్త:

ప్రజల భాగస్వామ్యంతో గంజాయి నిర్మూల సాధ్యం అని,గంజాయి రహిత సమాజానికి కృషి చేద్దామని ఎంపిడివో సి.సుజాత అన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం గంజాయి నిర్మూలనపై ఎంపిడివో ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ శాఖలతో కలిసి బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ,మానవహారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి చింతపల్లి ఎస్ఐ యాదయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ ,గంజాయిని నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలన్నారు.గంజాయి,మత్తు పదార్థాలు విక్రయించినా ,సాగు,రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.గంజాయి సమాచారం తెలిసేనత పోలీసులకు తెలియజేయాలని పేర్కొన్నారు.గంజాయి రహిత జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. యేవతే దేశ భవిష్యత్తు అని మత్తు మహమ్మారిలో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.చేయి చేయి కలుపుదాం,మత్తును నిర్మూలిద్దామే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఎవరైనా గంజాయి, డ్రగ్స్ విక్రయిసేనత కఠిన చర్యలు తీసుకుంటామని,అలాంటివారిపట్ల జాగ్రత్తగా ఉండి సమాచారం అందించాలని వారు కోరారు. గంజాయిరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేద ప్రజల్లో నిలిచిన వ్యక్తి కామ్రేడ్ మాదగోని నరసన్న

..బంగారుగడ్డలో ఘనంగా 25వ వర్థంతి

చండూరు రూరల్,28ఆగష్టు,ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు ముద్దు బిడ్డ పేద ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు అమరజీవి కామ్రేడ్ మాదగోని నరసన్న అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్వరాజు రామలింగయ్య అన్నారు.మాదగోని నరసింహ 25వ వర్థంతి సందర్భంగా చండూరు మండలం బంగారిగడ్డ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న ఆయన స్థూపానికి రామలింగయ్య, నలపరాజు సతీష్‌కుమార్‌లు పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం పాటు పడిన వ్యక్తి నరసింహ అని ,చండూరుమండలంలో పార్టీ బలోపేతం చేసినవారిలో ఒకరన్నారు.నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడని ,ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య,బొడ్డు వెంకటేశ్వర్లు, బంగారుగడ్డ మాజి సర్పంచులు బోయపల్లి జంగయ్య,భిక్ష-మయ్య,మాజి జెడ్పీటిసి మాదగోని విజయలక్ష్మి,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, దోటి వెంకన్న,బండమీది వెంకటేశం,గంట రమేష్,సిహెచ్ ఉషయ్య, బంగారిగడ్డ సిపిఐ శాఖ కార్యదర్శి పల్లె నరసింహ,నాయకులు పల్లె శంకరయ్య, మాదగోని అరుణ్‌గౌడ్, కొండ్రెడ్డి సాయి,జక్కలి పరమేశ, మాదగోని వెంకటేశం, మాదగోని శ్రీశైలం,తలారి ముత్తయ్య,బోయపల్లి శివలింగం,కాటపల్లి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలి

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

కట్టంగూర్,ఆగస్టు 28,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని, దైవభక్తితోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పరడలో గౌడ కులస్తులు నూతనంగా నిర్మిస్తున్న శ్రీకంఠ మహేశ్వరస్వామి దేవస్థాన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ గ్రామంలో గౌడ కులస్తులు ఆలయాన్ని నిర్మించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని, స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలను అందజేస్తానని ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, టిపిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహా,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్,మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్, వైద్యవిధాన పరిషత్ మాజీ అధ్యక్షులు, పరడ వాసి డాక్టర్ దండెంపల్లి రాములుగౌడ్, సిపిఐఎం జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది యాదగిరిగౌడ్, మాజీ సర్పంచి పుట్టా నర్సింహా రెడ్డి, బద్దం శ్రీనివాస్‌గౌడ్, బద్దం రాములు,బద్దం బిక్షం,కొండ యాదయ్య గౌడ్, దండెంపల్లి సైదులు, కొలిపాక యాదయ్య, దండెంపల్లి నర్సింహా, దండెంపల్లి ఎంకన్న,ఐతగోని సైదులుగౌడ్,కొంపెల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త తనమీద ఎంతో అభిమానంతో కూతురుని ఆశీర్వదించమని వచ్చి ఆహ్వానించిన నాయకుడు వల్కి శంకర్ కుమార్తె వివాహానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం బుధవారం హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, స్థానిక నాయకులు దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, వడ్డగోని నర్సింహ్మ,కొమ్మనయిన మల్లేష్, జెరిపోతుల భరత్, వేముల నర్సింహ్మ, పుల్లెంల అచ్చాలు, వడ్డె భూపాల్ రెడ్డి, జాల సైదులు, అశోక్, చందు,తొలుససూరి నర్సింహ్మ, సంపత్, వేముల సత్తయ్య తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మునుగోడు వార్త

గ్రామాభివృద్ధి కమిటీల ఏర్పాటు

నాంపల్లి,28ఆగష్టు,ప్రభాతవార్త:

నాంపల్లి మండలంలోని పలు గ్రామాలలో గ్రామ కమిటిలు వేశారు. రేవల్లి, ఫకీర్‌పురం, సుంకిశాల,బిటిపురం ,రాజ్యతండా గ్రామాలలో గ్రామాభివృద్ధి కమిటీలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజి ఎంపిపి పూల వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొమ్ము భిక్షం,మలిగిరెడ్డి చంద్రారెడ్డి,నారాయణరెడ్డి,పానుగంటి వెంకటయ్య,కలకొండ దుర్గయ్య, సందీప్,అడ్వకేట్ కోరె కిషన్,యూత్ నాయకులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయ్‌ప్రసాద్ జన్మదిన వేడుకలు

చింతపల్లి,28ఆగష్టు,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి,యువ నాయకులు దండేటికర్ విజయప్రసాద్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించాయి.బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయప్రసాద్ చేత కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల తరుపున పోరాడుతానని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీకి విజయప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు

కట్టంగూర్,ఆగస్టు 28,ప్రభాతవార్త

రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో బుధవారం కట్టంగూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్యపరమైన పరీక్షలతో పాటు కంటికి సంబంధించిన దృష్టి సమస్యలపై కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు190 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి తగిన వైద్యసలహాలను అందజేసి,కంటి అద్దాలు అవసరమైనటువంటి విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు అంబటి అంజయ్య,వైద్యులు డాక్టర్ యం.రాంరెడ్డి, డాక్టర్ కే.ప్రియాంక, అప్తామాలిస్టూ అనిల్‌బాబు,పల్మానాలిజిస్ట్ విజయ్ కుమార్, ఎ.ఎన్ఎమ్ ఉదయా,ఉపాధ్యాయులు కొంక ఆంథోని పాల్గొన్నారు.

మానవసేవే మాధవ సేవ

అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త ఎన్ని దానాలు చేసిన తృప్తి పడని మనిషి కడుపునిండా అన్నం తిన్నాకమాత్రం ఎంతో తృప్తి చెందుతాడనే మన పెద్దలు అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని అన్నారని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరుపేదలకు, అభాగ్యులకు నిరంతరం సేవలందించడమే లక్ష్యంగా ఎన్నో సంవత్సరాలుగా తన పరిధికి మించి కూడా సేవలందిస్తున్న మనసున్న సామాజిక సేవా భావం కలిగి తన సంకల్పం నెరవేరడం కోసం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారు మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ సేవా సంస్థల సహకారంతో రక్తదానం చేస్తూ ఎంతో మందికి జీవనదానం చేసిన నాగరాజు భావసారూప్యత కలిగిన సభ్యులతో మనం స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టారు.మధ్యతరగతి కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన ఆయన ఆకలి విలువను గుర్తెరిగి పది మందికి అన్నదానం చేయాలని సంకల్పించారు.మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతి రోజు నిత్య అన్నదానం చేసి కనీసం 100 మంది నిరుపేదలకు ఆకలి తీర్చాలని మరో 9 మంది దాతల సహకారంతో మధ్యాహ్నం ఉచిత భోజనం అనే గొప్ప కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.నిత్యం ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలందించాలని కృషి చేసే నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆయన సంకల్పాన్ని అభినందించి స్వయంగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి వెన్నుతట్టి ప్రోత్సహించారు. బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిరుపేదలకు ఆకలి తీర్చేందుకు మధ్యాహ్నం ఉచిత భోజనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అందరికీ అన్నదానం చేశారు.వీరు మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని, ఎక్కడైనా తన అవసరం వస్తే తప్పక సహాయ సహకారాలను అందిస్తానని అనడంతో సంస్థ సభ్యులు, దాతలు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో దాతలు దైద రవీందర్, దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ,మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఆర్ఐలు ముఖేష్, మహేందర్, రావుల శ్రీను, మాశెట్టి రాజీవ్ కుమార్, సట్టు సత్తయ్య, జెర్రిపోతుల భరత్, రాఘవ రెడ్డి సంస్థకు అండదండగా ఉండి పథకాన్ని ముందుకు నడిపిస్తామని ఎమ్మెల్యేకు విశ్వాసం కలిగించారు.ఈ సందర్భంగా దైద నాగరాజు మాట్లాడుతూ దాతలతో పాటు నలుగురికి పట్టెడు అన్నం పెట్టాలన్న కోరిక ఉన్న మనసున్న మహారాజులు ఎవరైనా ముందుకు వచ్చి తమకు తోచిన ఆర్థిక హార్థిక సహాయ సహకారాలను అందించాలని ఎటువంటి సహాయం అయినా తాము దానిని స్వీకరించి ఈ మహాయజ్ఞాన్ని కొనసాగిస్తామని అన్నారు.అందరూ అందరికీ అన్నదానం చేయలేకపోయినా కొంతలో కొంత దానం చేయగలిగినా అది ఎంతో మందికి చేరుతుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు, సమాజ సేవకులు పాల్గొని సంస్థ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకునేలా బోధన చేయాలి

- మధ్యాహ్న బోజనం రుచిగా వండాలి
- మెరుగైన బోధన చేయాలి
- జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి

చిట్యాల రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి నైపుణ్యం పెంపొందించుకోవాలని, ఈ దిశగా ఉపాధ్యాయులు బోధన చేపట్టాలని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలను ఆయన బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. అభ్యసనంపై తరగతి గదుల్లోకి వెళ్ళి విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. పాఠ్యాంశాల్లోని పలు ప్రశ్నలను విద్యార్థులను అడిగి సమాధానాలు రాబట్టి సందేహాలను నివృత్తి చేశారు. పదో తరగతి గదిలో విద్యార్థుల్లో కలిసి బెంచీపై కూర్చుని ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనలు చేశాక విద్యార్థులు పాఠ్య పుస్తకాల్లోని పాఠ్యాంశాల అభ్యసనపై ఉపాధ్యాయులు దృష్టి సారించి విద్యార్థులు అభ్యసనాభివృద్ధి జరిగేలా చూడాలని ప్రతి విద్యార్థి అభ్యసన పరిశీలించాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులు అభ్యసనాభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల అభ్యసనపై దృష్టిని సారించాలన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనంను పరిశీలించి వంటకాలను రుచి చూశారు. విద్యార్థులకు మెను ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలన్నారు. ఇందులో రుచి నాణ్యత ఉండాలని సూచించారు. ఆయన వెంట ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయులు ఉన్నారు.

విశ్వవ్యాప్తంగా ఇంజనీరింగ్ సేవలో భారతీయులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త నేటి పోటీ ప్రపంచంలో విశ్వవాప్తంగా ఇంజనీరింగ్ సేవలో భారతీయులు ఉండడం మన దేశ మేధా సంపత్తికి తార్కాణం అని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి పేర్కొన్నారు.బుధవారం విశ్వవిద్యాలయం ఆవరణలో సిహశ్రీచ్ సుధారాణి అధ్యక్షతన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, శ్రద్ధాసక్తులతో అందుబాటులో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు నిరంతరం విద్యార్థుల సేవలో ఉంటూ వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. కాళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సుల, విద్యార్థులకు అందించే సదుపాయాలను వివరించారు. మంచి చెడుల విచక్షణతో సన్మార్గంలో పయనిస్తూ తల్లిదండ్రులకు దేశానికి కీర్తిని అందించాలని సూచించారు.వివిధ శాఖల అధిపతులు, ఎస్ఎస్ఎస్ వంటి వాటి ద్వారా అందించే శిక్షణ, అనంతరం లభించే ఉపాధి అవకాశాలు, ప్లేస్మెంట్లు పై డా॥ప్రశాంతి, మద్దిలేటి, డీన్ ఆచార్య రేఖ, డా॥హరీష్ కుమార్ మరియు ఆయా శాఖాధిపతులు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు.అనంతరం కళాశాల క్షేత్ర పర్యటనలో బాగంగా ఉన్న సేవలను వివరించారు.కార్యక్రమంలో ప్రిన్సి పల్ సిహెచ్.సుధారాణి, విజయ్ కుమార్, రామచంద్రుడు,అశ్విని తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘన వీడ్కోలు

చిట్యాల, ఆగస్టు 28, ప్రభాతవార్త:

స్థానిక ప్రాథమిక పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ పదోన్నతిపై వెళ్లిన కందిమల్ల విజయలక్ష్మికి పాఠశాలలో ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి సత్తయ్య, కాంప్లెక్స్ ప్రథమ ఉపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, సరిత, సుధాకర్‌రెడ్డి, పుష్పలత, మాధవి, ఊర్మిల భవిత కేంద్రం ఉపాధ్యాయులు శ్రీనివాస్, గీత తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌లో సమస్యలు పరిష్కరించాలి

చిట్యాల, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌ల సమస్యలను పరిశీలించారు. కోరుతూ తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషియన్ ఫెడరేషన్ చిట్యాల మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక డిప్యూటీ తహశీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. సాంకేతిక శిక్షణల కొరకు ఎలక్ట్రిషన్ అసోసియేషన్ భవన నిర్మాణం కోసం వెయ్యి గజాల స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కమిటి అధ్యక్షుడు బారాల స్వామి, సంఘం రాష్ట్ర సలహాదారుడు ఖమ్మంపాటి నరసింహా, బెల్లి యాదయ్య, తాడూరు చంద్రం, కడారి వెంకన్న, జడల మహేష్, వైరాల రాహుల్, కొసనం శేఖర్, చింత అశోక్, సిలివేరు బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ అందించాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన రైతుల ందరికీ ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీతో పాటు రైతు భరోసా అమలు చేయాలని ఆ పార్టీ నాయకులు ఎస్సార్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.అర్హత కలిగిన రైతులందరికీ రైతు రుణమాఫి అమలు కాకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారని , ప్రభుత్వం ఇప్పటివరకు 50 శాతం మాత్రమే వర్తిందని అన్నారు.రుణమాఫీ కోసం రైతులు బ్యాంకులో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హత ఉన్నా రుణమాఫి అమలు కాని వారికి కూడా పథకం అమలు చేయాలనే డిమాండ్ తో కలెక్టరేట్ ముందు చేయబోతున్న ధర్నాలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, కమిటి సభ్యులు ఆమనగంటి ఐలయ్య, దండు రవి తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీ రాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యవసాయాధికారి జావేద్

నేరేడుచర్ల ఆగష్టు 28 ప్రభాతవార్త

వివిధ కారణాల వలన ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుణమాఫీ రాని రైతులు వ్యవసాయాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి జావేద్ కోరారు. ఆయన బుధవారం నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ రైతు రుణమాఫీకి సంబంధించి కుటుంబ సభ్యుల ధృవీకరణ కానివారు నేరేడుచర్ల మండలంలోగల బ్యాంకుల్లో పంట రుణం తీసుకున్న రైతులు మండల వ్య వసాయాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి తెలపాలని పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉండి పంట రుణం రూ. 2 లక్షలు పైన ఉన్న రైతులు దరఖాస్తు ఇవ్వవలసిన అవసరం లేదని ఈ రైతులకు ప్రభుత్వం నుండి నిధులు విడుదలైన వెంటనే వారి ఖాతాలలో జమ అవుతా యన్నారు. రేషన్ కార్డు ఉండి పంట రుణం రూ.2 లక్షలలోపు

ఉన్న వారు రుణమాఫీ కాకుండా ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డు తో స్టేటస్ చెక్ చేసిన ప్పుడు నో డేటా ఫౌండ్ అనే కారణం వచ్చిన రైతు లకు వారి యొక్క వివ రాలను ప్రభు త్వం సంబంధిత బ్యాంకుల నుండి తీసు కోవడం జరిగి ందని, ఆ రైతులకు ప్రభు త్వం నిధులు విడుదల చేసినప్పుడు రైతుల ఖాతాలో జమ అవుతాయన్నారు. ఇప్పటికే దరఖాస్తు ఇచ్చిన రైతులు తిరిగి ఇవ్వవలసిన అవ సరం లేదని ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని రైతులు మాత్రమే చేసుకోవాలని కోరారు.

పంట రుణమాఫీ వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

కేతేపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:

పంట రుణమాఫీకి సంబందించి కుటుంబ సభ్యుల నిర్ధారణ కావలసి ఉన్నదని చూపిస్తున్న రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు కేతేపల్లి మండల పరిధిలో ఉన్న గ్రామాలలో పర్యటించి రైతుల యొక్క కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసి రుణమాఫీ భరోసా యాప్ నందు వారి యొక్క వివరాలను పొందుపర్చడం జరుగుతున్నది. కావున రైతులు వ్యవసాయ అధికారులు షెడ్యూల్ ప్రకటించిన తేదీల్లో గ్రామంలో సంబంధిత కుటుంబ సభ్యులు అందరు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తెలియ చేయటం జరుగుతుందన్నారు. పంట రుణం తీసుకున్న రైతు కుటుంబంలోని సభ్యులందరూ విడుదల చేసిన షెడ్యూల్ రోజు గ్రామంలో అందుబాటులో

ఉండా లన్నారు. వ్యవసాయ అధికారి ఆ కుటుంబ సభ్యుల యొక్క ఫోటోను యాప్‌లో పొందు పర్చడం జరుగుతుంది. మరియు డిక్లరేషన్ కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కేతేపల్లి పరిధిలో 308 మంది రైతు కుటుంబాల యొక్క నిర్ధారణ చేయాల్సి ఉందని రైతులు సహకరించి అందరి వారి యొక్క కుటుంబాలను ఆన్‌లైన్ యాప్ నందు నమోదు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి పురుషోత్తం, ఏఈఓ నాగరాజు, బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

చౌటుప్పల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పేద, మధ్య తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమౌతున్నారని, తక్షణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సమరభేరి సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా విద్యార్థులతో స్వాగతం తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసి బస్టాండ్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తితో కలిసి ఆయన మాట్లాడుతూ విదా ర్థి రంగ సమస్యలు పరిష్కరించాలని, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎనలేని పోరాటం నిర్వహి స్తుందన్నారు. గత వారం రోజులుగా ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృందం విద్యారంగ సమస్యలపై 600 కిలో మీటర్ల మేరకు నిర్వహించిన యాత్ర చౌటుప్పల్‌లో ముగిసిందని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు. గత నాలుగు సం.రాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలన్నారు. విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంతో ప్రభుత్వ విద్యా రంగం మరింత నిర్వీర్యం అవుతుందన్నారు. వసతి గృహాలు, గురుకులాలకు అధిక నిధులు

కేటాయించి మౌళిక సదుపాయాలను మరింత మెరుగు పర్చాలన్నారు. చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. వెంటనే ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లావుడియా రాజు, చింతల శివ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బోదాసు వెంక టేశం, పల్లె శివకుమార్, అర్ల రాహుల్, వేముల నాగరాజు, కాసుల నరేష్, జిల్లా కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, ఈర్ల కార్తీక్, నరేందర్, మహేష్, సాయి, నాయకులు బోదాసు నరేష్, రుద్రగోని మధు, గుడ్డేటి సూర్జిత్, బోయ మహేష్ తదితరులున్నారు.

మట్టపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మఠంపల్లి ఆగష్టు 28 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేతమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామివారి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో స్వామివారికి విశేష అర్చనలు, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పొన్న వాహన సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పెదవీడు యాదవ (గొల్ల) సోదరులచే ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా బుధవారంభక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక దర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్ కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, బదరీనారాయణచార్యులు, మార్తి లక్ష్మి నరసింహమూర్తి, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా పెట్టాలి

మేళ్లచెరువు ఆగష్టు 28 ప్రభాతవార్త

మండలంలోని యతిరాజపురం, మంగలికుంటతండా గ్రామాలలో బుధవార ం ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.పద్మ పరిశీ లించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు, చిన్నారులకు మధ్యాహ్న భోజనం నాణ్యతగా పెట్టాలని, పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రా లలో పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. రికార్డులను పరి శీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి గోరుగంటి దీప్తి, నాగలక్ష్మితోపాటు ఉపాధ్యాయులు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ ఇంటింటి సర్వే

నాగారం 28 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో రైతు రుణమాఫీ ఇంటింటి సర్వేను మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతు రుణమాఫీలో భాగంగా 2 లక్షల రుణమాఫీ కానీ రైతుల ఇంటింటికి తిరిగి వివరాలను సేకరించి ప్రత్యేక యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. సర్వేలో బ్యాంక్ అకౌంట్ ఆధార్‌లలో పేర్లు ఒకేలాగా లేకపోవడం రేషన్ కార్డులో పేరు లేపోవడం వంటి కారణాల వల్ల రుణమాఫీ కాలేదని నిర్ధారణైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నకిరేకల్ పట్టణంలో పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు వద్ద నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలకుంట్ల సైదులు, ఆలకుంట్ల కిష్టయ్య, చంద్రయ్య, పుల్ల య్య, అంజయ్య, యాదయ్య, వెంకన్న, బాబురావు, యాదగిరి, లింగ య్య, సిద్ధు, మధు, సైదులు, నర్సయ్య, సుమారు 30మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వేముల వీరేశం వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖి

...జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పుట్ల శ్రీనివాస్

చండూరు,28ఆగష్టు,ప్రభాతవార్త:

చండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మండలంలోని సీజనల్ వ్యాధులు,జ్వర సంబంద కేసులను గురించి మండల వైద్యాధికారి డాక్టర్ మాస రాజును అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో పలు రికార్డులను తనిఖీ చేశారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఆయన వెంట డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,డాక్టర్ సంధ్య బ్లెస్సి, సూపర్వైజర్లు ఝాన్సీ,విజయ,ఆసుపత్రి సిబ్బంది లక్ష్మి,వెంకన్న,పద్మ,రజని,సతీష్

బకాయిలు చెల్లించాలంటూ సంగం డైరీ ఎదుట రైతుల అందోళన

మిర్యాలగూడ, అగస్టు 28 ప్రభాతవార్త

పాత బకాయిలు చెల్లించాలంటూ పాల రైతులు బుధవారం డైరీ ఎదుట అందోళన చేశారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలంశ్రీనివాస్‌నగర్ సమీపంలో గతంలో గల వీటి డైరీ నిర్వాహకులు తమ వద్ద పాలు పోయించుకొని ఇప్పటి వరకు బకాయిలు చెల్లించకపోగా వేలం పాటలోడైరీ దక్కించుకున్న సంఘం నిర్వాహకులు నూతన యాజమాన్యలతో డైరీ ప్రారంభించాల్సిన సమయంలో విషయం తెలుసుకున్న రైతులు డైరీ ప్రారంభోత్సవంనిలుపుదల చేయాలంటూ టెంట్ వేసుకొని ధర్నా నిర్వహించారు. పాత యాజమాన్యం రుణ సంస్థలకు అప్పులు చెల్లించకపోవడంతో నిర్వహించిన వేలంలోఅంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దూదిపాల నరేందర్ సంగం డైరీ యాజమాన్య హక్కులను పొందారు. తమకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా నూతన డైరీని ప్రారం భించేది లేదని రైతులు అందోళన చేపట్టి డైరీ లోపటికి వెళ్లే ప్రయత్నం చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు సర్ధిచెప్పినప్పటికీ ధర్నా విరమించలేదు.

నిర్వాహకులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. వెంకటేశ్వర డైరీ నిర్వాహకులు చిలుకూరి సత్యనారాయణమాట్లాడుతూ 25కోట్ల వ్యయం చేసే వీటి డైరీ అస్తులను తమకు తెలియకుండానే రుణ సంస్థలు వేలం వేసి రూ.11.50కోట్లకు మాత్రమే సంగం డైరీకి అప్పగించిందన్నారు. రైతులకు బకాయి సొమ్ము చెల్లింపులు ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని చెప్పిన నూతన యాజమాన్యం మాట మార్చిందని రైతులకు న్యాయంజరిగే వరకు డైరీ నిర్వహణ చేపట్టవద్దని డిమాండ్ చేశారు.

ఋణమాఫీకై కుటుంబ నిర్ధారణ సర్వే

...సదస్సులో పాల్గొన్న వ్యవసాయ అధికారులు

...ఋణమాఫీ కోసం గ్రామాల్లో సర్వే

చింతపల్లి,28ఆగష్టు,ప్రభాతవార్త:

రైతులు పంట రుణం 2 లక్షల రూపాయలు రేషన్ కార్డు లేక రుణం మాఫీ కాని రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి తెలిపారు.మండల పరిధిలోని వర్కాల గ్రామంలో బుధవాంర రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సర్వే షెడ్యూల్ సదస్సును నిర్వహించారు.కుటుంబ సభ్యులు నిర్ధారణ యాప్ ద్వారా వివరాలు నమోదు చేయబడతాయని ఆమె తెలిపారు.ఆయా గ్రామాలలో నిర్ధేశించిన తేదీలలో రైతు కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డుల వివరాలు వ్యవసాయ అధికారులకు అందించాలని ఆమె సూచించారు. మండలంలో బుధవారం నుండి సెప్టెంబర్ 19వ తేదీవరకు ఆయా గ్రామాలవారిగా రైతు రుణమాఫీ సర్వే చేయబడుతుందని తెలిపారు. అదేవిదంగా చింతపల్లి మండలంలోఇన రైతులు వేరే మండల పరిధిలోని బ్యాంకులలో పంట రుణం

తీసు కున్నవారు మండలాధికారులను సంప్రదించాలన్నారు.ఫ్యామిలీ గ్రూపింగ్ కోసం వచ్చే రైతులు ఫ్యామిలీ మెంబర్స్ అందరూ ఆధార్ కార్డులు తీసుకుని రావాలని సూచించారు.రేషన్ కార్డులేక ఋణమాఫీ కానీ రైతు లందరూ గ్రామాల్లో నిర్ధేశించిన తేదీలలో వ్యవసాయ అధికారులను కలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహా,మౌనిక,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల ద్రువీకరణ

పెన్‌పహాడ్,28ఆగష్టు,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు రుణమాఫీ పథకంలో భాగంగా 2023-24 తెల్ల రేషన్ కార్డు లేని రుణ మాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల ద్రువీకరణ కొరకు రుణమాఫీ పోర్టల్‌లో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ చేయాల్సిఉన్నదని మండల వ్యవసాయ అధికారి బి.అనిల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రుణమాఫీ కాని రైతులు తమ కుటుంబంలోని సభ్యుల ఆధార్‌కార్డులు,భూమి పాస్ పుస్తకం జీరాక్స్‌లతోపాటు కుటుంబ సభ్యుల వివరాలను నింపి, మండల వ్యవసాయ అధికారికి నేడు సమర్పించాలని అన్నారు. వారికి రుణమాఫీ నిధులు జమ చేయడబతాయని ఆయన తెలిపారు.రైతు సోదరులందరూ ఈ

అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన ప్రకటన ద్వారా కోరారు.ఏ షెడ్యూల్‌లో చూపబడిని రెవెన్యూ గ్రామ పరిధిలోని గ్రామ పంచా యతీలో ఆయన రెవెన్యూ పరిధిలో ఈ అవకాశాన్ని వినియో గించుకో వాల్సిందిగా సూచించారు. ఏపిజివిబి పెన్‌పహాడ్ బ్యాంకులో క్రాఫ్‌లోన్ తీసుకుని కుటుంబ సభ్యుల నిర్ధారణ కాని రైతులు గురువారం ఉదయం 10 గంటలకు పెన్‌పహాడ్ సొసైటీ దగ్గరకి కుటుంబంలో ఉన్న అందరి ఆధార్‌కార్డులు తీసుకురావాలని తెలిపారు.

వివోఏలను సెర్ప్
ఉద్యోగులుగా గుర్తించాలి

కాంగ్రెస్ ఎన్నికల ముందు వివోఏలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మినారాయణ

నల్లగొండ 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో వివోఏలుగా పనిచేస్తున్న అందరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అప్పటి వరకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివోఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిఆర్డిఏ పిడి కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం ఏపిడికి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకెపి వివోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె చేస్తున్న సందర్భంగా మాకు మద్దతు ఇచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి, సీతక్క ముఖ్యమంత్రిగా పిఆర్ మినిస్టర్‌గా ఉన్నారని అందుకోసం వెంటనే వివోఏల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అర్హత కలిగిన వివోఏలను సిసిలుగా ప్రమోషన్ ఇవ్వాలని సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య, పొడిచేటి సులోచనలు మాట్లాడుతూ వివోఏలు ఎంత కష్టపడి పనిచేసిన టార్గెట్ల పేరుతో సిసిలు ఏపిఎంలు వేధిస్తున్నారని వివోఏలకు సంబంధం లేని ఆన్‌లైన్ పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిసిలు చేస్తున్న తప్పుల వల్ల అనేక మంది వివోఏలకు వేతనాలు సకాలంలో రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తొలగించిన వివోలందరిని వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మంగమ్మ, కల్లూరి రేణుక, పద్మ, నాగమణి, బద్రి, సైదులు, సిఐటియు నాయకులు వెంకన్న, యూనియన్ నాయకులు లలిత, పద్మ, పి.లలిత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సంఘాల సమాఖ్యలన్నీ బలోపేతం కావాలి

-మహిళా సమాఖ్య సభ్యులతో గంజాయి అరికట్టాలని ర్యాలీ..

-జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ, అగస్టు 28 ప్రభాతవార్త

జిల్లాలో గంజాయి అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోబుధవారం ఎండిఓ శేషగిరిశర్మతో కలిసి మొక్కలు నాటారు. మిర్యాలగూడల సమాఖ్య ఒకటినందు ఏర్పాటు చేసిన 14వ మండల సమాఖ్య సర్వసభ్యసమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సంఘాల సమాఖ్యలన్నీ బలోపేతం కావాలని, మండలంలో ఉన్న సంఘాలు ఏ-గ్రేడ్‌లో ఉండాలని, బ్యాంక్ లింకేజి శ్రీనిధి రుణాలు బకాయిలు లేకుడా వందశాతంరికవరీ చేయాలన్నారు. ఇందిరామహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా పెరటికోళ్ల పెంపకం, పాడి గేదెల పెంపకం, మిల్క్‌పార్లర్, ఇందిరామహిళ శక్తి క్యాంటీన్లను ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను గడువులోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం గంజాయిని అరికట్టాలని మహిళా సమాఖ్య సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో స్పెషల్ ఆఫీసర్ శంకర్‌రావు, ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎపిఓ కృష్ణ మూర్తి, ఝాన్సీ, ఈసి కళావతి, సిసిలు హైమావతి, నాగేంద్రమ్మ, రాజేష్, పిచ్చమ్మ,అన్నపూర్ణ, రాణి, శైల,టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, వివోఏలు లక్ష్మిపార్వతి, చంద్రకళ, సరిత, పద్మ, నాగలక్ష్మి, స్వాతి, నాగమణి, చౌరమ్మ, జాన్,రాంబాబు, వాలియా, శోభపాల్గొన్నారు.

మార్కెట్‌కు భారీగా పెసలు రాక

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మార్కెట్ యార్డుకు ఈ సీజన్‌లో భారీగా పెసర్లు వచ్చాయని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. తిరుమలగిరి మార్కెట్‌లో అన్ని మార్కెట్ల కంటే ధరలు రైతుకు అనుకూలంగా ఉన్నాయని, మన మార్కెట్‌కు రైతులు దాన్య విక్రయించడానికి సంతోషంతో ఉన్నారని, అందుకే అన్నింటికంఏ మన మార్కెట్ యార్డుకు అధికంగా ధాన్యం వస్తుందని ఆయన తెలిపారు. బుధవవారం హైయెస్ట్‌గా రూ.8020 లోయస్ట్ రూ.5821 ధర పలికిందని ఆయన తెలిపారు.

రుణమాఫీ రాని రైతులను గుర్తించిన
వ్యవసాయ అధికారి

తిరుమలగిరి ప్రభాతవార్త:

మండలంలోని తొండ గ్రామంలో రేషన్ కార్డు లేకుండా రైతు రుణమాఫీ కాకుండా ఉన్నవారికి 12 రైతు కుటుంబాలకు గుర్తించి మ్యాపింగ్ చేశామని మండల వ్యవసాయ అధికారి సిహెచ్.నాగచైతన్యరావు తెలిపారు. బుధవారం కొండ గ్రామానికి వెళ్లి రైతులను గుర్తించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు కె.వెంకటరెడ్డి, లక్ష్మీ చైతన్య, రైతులు పాల్గొన్నారు.

భాజపా, కాంగ్రెస్ కుట్రలో భాగమే కవితపై అక్రమ మద్యం కేసు

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 28 ప్రభాతవార్త

తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారిణి కల్వకుంట్ల కవితపై ఢిల్లీ మద్యం కేసు భాజపా, కాంగ్రెస్ పార్టీల కుట్రలో భాగంగా జరిగిందని హుజూర్‌నగర్ మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో మంచి పేరుతో రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు దీటుగా పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితను రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ మద్యం కేసులో ఇరికించారని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈడి, సిబిఐ లాంటి దర్యాప్తు సంస్థలను తమకు అనుకూలంగా మలుచుకొని ప్రత్యర్థి పార్టీల నేతలను అక్రమ కేసులతో వేధిస్తున్నారని అన్నారు. ఢిల్లీ మద్ యం కేసులో 20 నెలలుగా 493 మంది సాక్షులను, 57 మంది నిందితులను విచారించి ఒక్క రూపాయి కూడా రికవరీ కాకపోవడం ఇది తప్పుడు కేసుగా అర్థమవుతుందన్నారు.సుప్రీం కోర్టు కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరు చేస్తూ సిబిఐ, ఈడి దర్యాప్తులపై అనుమానం వ్యక్తం చేయడం రాజకీయ కుట్ర జరిగిందనడానికి సాక్ష్యంగా భావిస్తు న్నామన్నారు. అక్రమ కేసులతో ఉద్యమ కారులను అణిచివేయలేరని కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు, నేతలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ మండల నాయకులు షేక్ అలీ, మల్లేపల్లి నర్సింహారావు, దూబ బాలసైదులు, యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య, చీకూరి సాయికుమార్ తదితరులుపాల్గొన్నారు.

సీనియర్ ఆర్ఎంపి వైద్యులు ఖాజా మొయినుద్దీన్ మృతి

- సంతాపం తెలిపి నివాళులర్పించిన ఆర్ఎంపి సంఘం నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరికి చెందిన సీనియర్ ఆర్ఎంపి అనుభవ వైద్యులు, ఎల్ఐసి ఏజెంట్ మహ్మద్ ఖాజా మొయినుద్దీన్ బుధవారం అనారోగ్యంతోమృతి చెందారు. ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కె.మనూ ర్ అలీ, పలువురు ఆ సంఘ నాయకులు ఖాజా మొయినుద్దీన్ భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మనూ ర్ అలీ మాట్లాడుతూ లింగగిరి పరిసర గ్రామాల ప్రజలకు 45 సంవత్సరాలుగా ఎన్నో వైద్య సేవలందించి ప్రజలకు చేరువైన ఖాజా మొయినుద్దీన్ మరణం బాధాకరమన్నారు. ఆయన ఆత్మ కు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ బాబు, మండల గౌరవ అధ్యక్షుడు మ హబూబ్ అలీ, నాయకులు బాసా రామారావు, కడియాల రమేష్, చాంద్‌పాషా, రసూల్, అబ్దుల్, ప్రకాశ్, వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవిత అరెస్టు

-మాజీ ఎమ్మెల్యేగొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త :

కుట్రలో బాగానే ఎమ్మెల్సీ కవితను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేసిందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలపాత్ర పోషించడంతో పాటు జాగృతిని సంస్థను ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ కవిత ప్రజలను చైతన్యం చేశారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రాంతీయ పార్టీలను లొంగదీసుకోవాలనే కుట్రలో భాగంగానే తెలంగాణ ఎమ్మెల్సీ కవితను, ఢిల్లీలో గదుపుతున్నారని ఆమె ఆరోపించారు. ఈడీ అధికారులు అరెస్టు చేసిన తొలి రోజే ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ .. చేయని తప్పలకు ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసిన భయపడే ప్రసక్తే లేదని, నేను నిర్దోషిగా కడిని ముత్యంలా బయటకు వస్తానని కుండ బద్దలు కొట్ట చెప్పారని ఆమె గుర్తు చేశారు. సుప్రీం కోర్టు బెయిల్ ఇవ్వడం పట్ల మాజీ ఎమ్మెల్యే వ్యక్తం చేశారు.హైద్రాబాద్‌లోకలిసి శుభాకాంక్షలు తెలపడం జరుగుతుందని అన్నారు.

రహదారుల విస్తరణలో అనుమానాస్పద ప్రాంతాలలో కొలతలు వేసిన మున్సిపల్ అధికారులు

నేరేడుచర్ల ఆగష్టు 28 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపల్ అభివృద్ధి పనుల్లో భాగంగా గతంలో పెట్టిన మార్కింగ్ దాటి అక్రమ కట్టడాలు ఉంటే వాటిని తొలగించేందుకు బుధవారం మున్సిపల్ అధికారులు అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించి తిరిగి మరొకసారి మార్కు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ అశోక్‌రెడ్డి, డీఈ స్వాతి మాట్లాడుతూకాల్వ నిర్మాణం జరగని చోట రోడ్డుకు ఇరువైపులా 33 అడుగులలోపు ఉన్న ఆక్రమణలు తొలగించుకోవాలని ఆదేశించారు. ప్రధాన కూడలి వద్ద రోడ్డుకు ఇరువైపులా ముందుకు వచ్చి బండ్లు పెట్టుకునేందుకు స్థలం కిరాయిలకు ఇస్తున్నారని పలువురు వారి దృష్టికి తీసకురాగా పోలీస్ సహకారంతో వాటిని తొలగిస్తామన్నారు.డివైడర్ ఏర్పాటు చేసి బిటి రోడ్డు నిర్మాణం చేపట్టడంతోపాటు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ తెలిపారు. పనులకుఅడ్డంగా ఉన్న వారికి ముందస్తుగానే సమాచారం అందించి పనులు సాఫీగా సాగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు మధ్యలో నిలిచిపోవడంతో ప్రయాణీకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున త్వరిత గతిన పనులు పూర్తి చేయించేందుకు కాంట్రాక్టర్‌తో మాట్లాడినట్లు తెలిపారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి(పుట్టిన రోజు) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బుధవారం వేణుగోపాలుడికి అభిషేకం, పుష్పాలంకరణ, తులసి పూజ, ఆరగింపు, మంగళశాసనంలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద విని యోగం జరిగింది. యాదవుల చేత 'ఉట్టి కొట్టే' కార్యక్రమం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అర్చకులు నరగిరినాదుని మురళీ కృష్ణమాచార్యులు, ఎం.వి.ఎన్.జగన్నాధాచారు ్యలు, గుండా రమేష్, పొనుగుపాటి అశోక్, బూరుగడ్డ దేవస్థానంఈవో లక్ష్మణ్‌రావు, పశ్య పిచ్చమ్మ, వెన్న పద్మ, అధిక సంఖ్యలో యాదవులు, భక్తులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వన్‌టౌన్ సిఐగా కరుణాకర్

మిర్యాలగూడ, అగష్టు 28 ప్రభాతవార్త

మిర్యాలగూడ వన్‌టౌన్ సిఐగా కోట కరుణాకర్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ షీటీమ్ సిఐగా పనిచేస్తున్నకరుణాకర్ మిర్యా లగూడకు బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పని చేసిన సిఐ సుధాకర్ బదిలీపై హైద్రాబాద్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడ ుతూ ప్రభుత్వ ఉన్నతాధికారుల అదేశాలు పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు వనంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సుధీర్‌కుమార్, శేఖర్, సిబ్బందిలున్నారు.

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-వన్‌టౌన్ సిఐ కోట కరుణాకర్

మిర్యాలగూడ, అగష్టు 28 ప్రభాతవార్త

విద్యార్థులు యువత మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్టభావాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని మిర్యాలగూడ వన్‌టౌన్ సిఐ కోట కరుణాకర్‌అన్నారు. బుధవారం స్థానిక కెఎల్‌ఎన్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే సమస్యలతో పాటు సైబర్ నేరాలు, షీటిమ్, డయల్100ల ప్రాముఖ్యను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు విద్యార్థులతో పాటు అందరూ సహరించాలన్నారు. మాదకద్రవ్యాల రహితజిల్లాగా నల్లగొండను మార్చేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ ఇంచార్జి బిక్షం,ఎఎస్ఐలు నందిపాటి ప్రభాకర్, తబీత, షరీఫ్, ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, డైరెక్టర్లు హన్మంతరెడ్డి నరేందర్‌రెడ్డి, నరేందర్‌తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్‌లు సీజ్, కేసు నమోదు

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండలం బేగంపేట వాగు నుంచి రాత్రివేళలో ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల ఉపేందర్‌యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన వివరాలు చెబుతూ మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో బేగంపేట వాగులో అక్రమంగా ఇసుక నింపిన మూడు ట్రాక్టర్‌లను కనుగొని, వాటిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు అందజేత

డిఈవో అశోక్

పెన్‌పహాడ్,28ఆగష్టు,ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏటిసి తెలంగాణ అసోసియేట్ కాన్ బెర్ర ఆధ్వర్యంలో 60వేల రూపాయల నగదు బహుమతిని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతులమీదుగా బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే చేయూతను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా చదివి ఉన్నస్థానాలకు ఎదగాలని కోరారు. గ్రామీన ప్రాంత పేద విద్యార్థులను ప్రోత్సహించి బహుమతులను అందిస్తున్న సంస్థను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈవో రవి,పాఠశాల ఉపాధ్యాయ బృందం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో

నకిరేకంటి రవి,ప్రధానోపాధ్యాయులు కె.మల్లారెడ్డి, ఎసిజి ఈసీనయ్య,ఏఏపిసి చైర్మన్ వాణి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాదాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు సిపిఎం నివాళి

పెన్‌పహాడ్,28ఆగష్టు,ప్రభాతవార్త:

విద్యుత్ పోరాటంలో భాగం బషీర్ చౌరస్తాలో అమరులైనవారికి బుధవారం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ ఆనాడు అడ్డగోలుగా పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని శాంతియుత పద్ధతిలో ఉధ్యమిస్తున్న వామపక్ష కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విచక్షణారహితంగా కాల్పులు జరిపి రామకృష్ణ,విష్ణువర్ధన్, రెడ్డి బాలస్వామిలను ఆనాటి ప్రభుత్వం పొట్టనపెట్టుకుందని ,వారి త్యాగ ఫలితంగా గత 24 సంవత్సరాలుగా విద్యుత్ చార్జీలు పెంచేందుకు ఏ ప్రభుత్వానికి ధైర్యం చాలడం లేదని అన్నారు.ప్రజా స్వామ్య దేశంలో నిరసనలు చేయడం తప్పా అని ప్రశ్నించారు.అమర వీరుల త్యాగాలు వృధా కావని,వారు ప్రజల హృదయాల్లో జీవించే ఉంటారని అన్నారు.అలవిగాని

వాగ్దానాలు చేసిన పార్టీలు అవి అమలు చేసేవరకు కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తాయని,అందుకు ప్రాణాలను సైతం లెక్కచేయబోమని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్,డి.నిఖిల్ చక్రవర్తి,పరికే భరత్ ఉన్నారు.

ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:

విద్యాశాఖలోని సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు విద్యాశాఖలో విలీనం చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవరాం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష విభాగం విదానయశాఖ పరిధిలో ఉండి 15 ఏళ్ల నుండి చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రములో 22 వేల మంది జెబివిబిలలో, ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందక పోగా, మరణిస్తే అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక వివరాలు సేకరించి దహన సంస్కారాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, గతంలో ప్రతిపక్ష నాయకుని హోదాలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ

కారనక్రమంలో తెలంగాణ సమ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, ప్రధాన కారనయదంర్శి వెంకటరమణ, అధికార ప్రతినిధి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సయ్యద్, కార్యదర్శి రాంబాబు, గగులోతు చిన్న, ఐఆర్‌పిలు, టుటిఐలు, ఎల్‌డిలు, ఎంఎస్‌లు, పీటీఐలు పాల్గొన్నారు.

పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

సీఎంఆర్, కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభత్వ పాలనలో పేద ప్రజల అభివృద్ధి చెందమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగానే సత్తుపల్లి , వేంసూరు మండలాల్లోని 330 మంది సీఎంఆర్, కళ్యాణలక్ష్మీ పథకం కింద రూ. 2 కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేయడం జరిగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ మరియు మండలంలోని 106 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి కింద, 31 లక్షల 94 వేలు, కళ్యాణ లక్ష్మీ,షాదీముభారక్ కింద రూ. 92 లక్షల 10 వేలు చొప్పున అలాగే వేంసూరు మండలంలోని 81 మంది ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 27 లక్షల 52 వేలు మరియు కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ కింద 50 మందికి రూ. 50 లక్షల 50 వేల చొప్పున మొత్తం పై రెండు మండలాల్లోని రూ. 2 కోట్లు విలువైన చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే డా. రాగమయి అందజేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత పాలకులు చేసిన అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలు ఆదుకోవాలనే దృష్టితో మారుమూల గ్రామాల్లోని పేద ప్రజానికానికి వివిధ వ్యాధులు సోకి మెరుగైన వైద్యం చేయించుకున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలనే దృష్టితో సిఎం రిలీఫ్ ఫండ్‌కింద అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. అదే విధంగా వివాహం చేసుకున్నటువంటి మహిళా సోదరి మణులకు ఆర్థిక బరోసా కల్పించేందుకు వారికి కూడా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ పథకాల కింద ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను ఆరు నెలల వ్యవధిలోనే అమలు చేసి తీరుతుందని ఇది పేదల ప్రభుత్వమని, పేదలు కోరుకున్న విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై గత పదేళ్లగా చేయని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని, ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, సత్తుపల్లి,వేంసూరు తహసీల్దార్లు యోగేశ్వరరావు, రాజు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సజలరాణి, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్ పర్సన్ వెంకటప్పారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు శివ వేణు, పింగలిశామ్యుల్, సింగరేణి వేంసూరు మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, పార్టీ నాయకులు వెల్లి జగన్మోహన్‌రావు, పైజుద్దీన్, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు,కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు కమల్‌పాషా, వినుకొండ కృష్ణ, పోలగట్ల చెన్నకేశ్వరరావు తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

నేడు మండలానికి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రాక

మోతె,28ఆగష్టు,ప్రభాతవార్త:

నేడు మండలంలోని సిరికొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రాసన్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ప్రసాద్

త్రిపురారం,28ఆగష్టు,ప్రభాతవార్త:

త్రిపురారం నూతన ఎస్ఐగా వై.ప్రసాద్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కైగూరి వీరశేఖర్ బదిలీకాగా ఆయన స్థానంలో సూర్యాపేట ఎస్‌బిలో విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు.

విద్యుత్ అమరవీరులకు సిపిఎం నివాళి

పెన్‌పహాడ్,28ఆగష్టు,ప్రభాతవార్త:

విద్యుత్ పోరాటంలో భాగం బషీర్ చౌరస్తాలో అమరులైనవారికి బుధవారం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ ఆనాడు అడ్డగోలుగా పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని శాంతియుత పద్ధతిలో ఉధ్యమిస్తున్న వామపక్ష కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విచక్షణారహితంగా కాల్పులు జరిపి రామకృష్ణ,విష్ణువర్ధన్, రెడ్డి బాలస్వామిలను ఆనాటి ప్రభుత్వం పొట్టనపెట్టుకుందని ,వారి త్యాగ ఫలితంగా గత 24 సంవత్సరాలుగా విద్యుత్ చార్జీలు పెంచేందుకు ఏ ప్రభుత్వానికి ధైర్యం చాలడం లేదని అన్నారు.ప్రజా స్వామ్య దేశంలో నిరసనలు చేయడం తప్పా అని ప్రశ్నించారు.అమర వీరుల త్యాగాలు వృధా కావని,వారు ప్రజల హృదయాల్లో జీవించే ఉంటారని అన్నారు.అలవిగాని వాగ్దానాలు చేసిన పార్టీలు అవి అమలు చేసేవరకు కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తాయని,అందుకు ప్రాణాలను సైతం లెక్కచేయబోమని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్,డి.నిఖిల్ చక్రవర్తి,పరికే భరత్ ఉన్నారు.

పదవి విరమణ తప్పనిసరి.. ఎమ్మెల్యే

ఆలేరు, ప్రభాతవార్త ::

ప్రతి ఉద్యోగి పవి విరమణ సహజమే. వారి శేష జీవితం ఆరోగ్యాలతో గడపాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న బయోసైన్స్ ఉపాధ్యాయులు సంగి ఇస్తరి పదవి విరమణ పొదడంతో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. తన 35 యేళ్ళ జీవితకాలంలో తన సేవలు విద్యార్థులకు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా ఇస్తరి మాట్లాడుతూ .. నేను మాటూరులో విధులు నిర్వహించాను, ఒక్కచెట్టు నీళ్ళుపోసిన పండ్లు ఫలాలు రావు వవాటికి సమయం వచ్చినప్పుడే వస్తాయని, నా జీవతం కూడా అదే స్ఫూర్తిని తీసుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పూలనాగయ్య, గండసంతల మధు, వార్డు కౌన్సిలర్ రాయపురం

నర్సింహులు, మాజీ డైరెక్టర్ కుండే సంపత్, వట్టిపల్లి శ్రీనివాస్, కుళ్ళ, సిద్ధులు,నర్సింహులు, పల్లె మహేష్, దొంతుల ఎల్లేష్, సంగి నాగరాజు, నరేష్, రాయపురం శేఖర్, సుధాకర్, కర్రె సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని ఈ నెల 29న ఆర్డీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం రైతులకు , ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం తుర్కపల్లి సీపీయం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రైతులందరికి రుణమాఫీ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆగష్టు 29న భువనగిరి - చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు సీపీయం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నాలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పోతరాజ్ జహంగీర్, మండల కమిటీ

సభ్యులు తూటి వెంకటేశం, గడ్డమీది వెంకటేశం, తలారి మాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను సందర్శించిన జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్

భువనగిరి రూరల్, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహాస్వామి డిగ్రీ కళాశాలలోని డా.బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను బుధవారం యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్‌కు సంబంధించిన నిర్వహకులతో సంబంధిత సబ్జెక్టులకు చెందిన కౌన్సిలర్‌లతో సమావేశమై, వివిధ అంశాలపై చర్చించారు. స్టడీ సెంటర్‌లో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించుటకు వినూత్నమైన ఔటర్‌రీచ్ కార్యక్రమాలు, మెరుగైన అకాడమిక్ ఆఫర్‌లు, మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టారని నిర్వహకులకు ఆయన సూచించారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రర్ డా.సుధారాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో మాట్లాడుతూ .. డిగ్రీ, పిజీ చదువుకోవాలనుకునే వారికి అందుబాటులో ఉండేలా, నాణ్యమైన విద్యను అందించడానికి గత 40 సంవత్సరాలుగా యూనివర్సిటీ పనిచేస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజయాలు సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను పరిజ్ఞానాన్ని అందించడానికి అధ్యయన కేంద్రాలు రెట్టింపు ప్రయత్నాలను చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ కో.ఆర్డినేర్ డా.గంజి

రమేష్ వినతిపై స్టడీ సెంటర్‌కు కావాల్సిన ఫర్నీచర్, లాప్‌టాప్, ప్రింటర్ మొదలైన మౌళిక సదుపాయాలు వెంటనే సమకూర్చుటకు జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ సమ్మతిని తెలియజేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.శ్రీనివాస్, స్టడీ సెంటర్ కో.ఆర్డినేర్ డా.జీ.రమేష్, స్టడీ సెంటర్ జాక్టో బీ.బాలయ్య, అధ్యాపకులు బాల్‌రెడ్డి, సుధ, శివప్రసాద్, సత్యనారాయణ, బాలరాజు, పాండురంగం, లింగస్వామి, శివ, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి తాజా మాజీ ఎంపీటీసీ ఆర్థిక సహాయం

రాజాపేట,ప్రభాతవార్త ::

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్ బుధవారం మృతిచెందిన బత్తెం రాములు కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గ్రామమస్తులు బుడిగే రేణుక పెంటయ్యగౌడ్‌ను అభినందించారు.

ఉన్నత పాఠశాలలో ఉచింగా ప్లేట్‌లు, గ్లాసులు పంపిణీ

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండలం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భువనగిరి పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) జిల్లెల వెంకటరెడ్డి, దొగిపర్తి శ్రీహరిలు బుధవారం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అందరికి

200ల ప్లేట్‌లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందా రమేష్ మాట్లాడుతూ .. ప్రవాస భారతీయులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రదీప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్‌పర్సన్ చిక్క రమాదేవి, ఉపాధాయయులు పీ.సత్యానంద్, డీ.గణష్, గౌటే బాలరాజు, విజయలక్ష్మి, వి.ప్రభ, రమాదేవి, హేమలతలు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

గౌటె లక్ష్మణ్‌కు ఆలయం తరుపున సత్కారం

రాజాపేట, ప్రభాతవార్త :

గౌటె లక్ష్మణ్‌కు ఆలయం తరుపున సత్కారం చేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకస్వాములు చలివేద ఎలవెంకటరామకృష్ణప్రసాద్ శర్మ ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులుగౌటె లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

అలరించిన శ్రీకృష్ణుడు, గోపికల నృత్య విన్యాసాలు

రాజాపేట, ప్రభాతవార్త :

గోకులాష్టమి సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో చేసిన నృత్య విన్యాసాలు ప్రత్యేకంగా ఆకర్షణీయంగా నిలిచాయి. రాజాపేట శ్రీరామకృష్ణ సాయి మందిరంలో గోకులాష్టమని సందర్భంగా శ్రీకృష్ణుడు భౌతికల వేషాధారణలో పాల్గొన్న చిన్నారులు తమ చిలిపి చేష్టలు నృత్యం, విన్యాసాలు, ఆటలు పాటలతో ప్రత్యేకంగా అలరించారు. మంగళశారం రాత్రి సుమారు మూడు గంటల పాటు చిన్నారులు ఆలయంలో శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో తిరుగుతూ ఆడుతూ, పాడుతూ పండుగకు ప్రత్యేకతను తీసుకొచ్చారు. ఈ కృష్ణుని ఉత్తాంతములుతెలిపేపాటలకు వారు నృత్యాలు చేసి పాల్గొన్న భక్తులకు వారి తల్లిదండ్రులకు ఆనందాన్ని అందించారు. ఆలయ అర్చకస్వాములు చలివేదుల వెంకటరామకృష్ణప్రసాద్ శర్మ, వారికి వారి కుటుంబసభ్యులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులకు గౌటె లక్ష్మణ్ బహుమతులను అందజేశారు.

గణేష్ ఉత్సవాలలో నిర్వహకులు తగు జాగ్రత్తలు పాటించాలి

భువనగిరి రూరల్, ప్రభాతవార్త :

భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నపురంశైలం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శ్రీశ్రీశ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలకు సంబంధించిన సన్నాహ సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రారంభించారు. ఈస ందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అంగరంగ వైభవంగా నియకమ నిబంధనలు పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ మండపాల నిర్వహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవాలయానికి వీలైనంత తొందరగా రోడ్డు వేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, సలహాదారులు శ్రీనివాస్‌గౌడ్, దేవరకొండ నరసింహాచారి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీస్వయంభు ఆలయంలో రాజగోపురం నిర్మాణంకు భూమి పూజ

మేళ్లచెరువు ఆగష్టు 28 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో బుధవారం నూతనంగా నిర్మించే దక్షణ రాజ గోపురమునకు భూమిపూజలు, శంకుస్థాపన కార్యక్రమాలు శాస్రోక్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గణపతి హోమములు, వాస్తుపూజ, పంచామృత అభిషేకములు, పలు కా ర్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కాకునూరు భాస్కరరెడ్డి, వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు,కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి,

ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో అక్రమ కట్టడాలపై చర్యలకు హుడ్రా ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 28 ప్రభాతవార్త

హైద్రాబాద్‌లో అనుమతి లేకుండా నిర్మించిన, అలాగే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన కట్టడాలపై చర్య తీసుకునేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా (హైద్రాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) మాదిరిగా హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో హుడ్రా (హుజూర్‌నగర్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ని ఏర్పాటు చేయాలని ఉస్మానియా యూనివర్సిటి జెఏసి నాయకుడు సోమగాని నరేందర్‌గౌడ్, ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్ నందు ఏర్పాటు చేసిన

విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ మున్సిపాల్టీ, రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం హుడ్రా పని చేయాలని కోరారు. హుజూర్‌నగర్ పట్టణంలో, మండలపరిధిలో చెరువులు, కుంటలు, ఎన్ఎస్పీ కాలువ కట్టలు, నాలాలు, ప్రభుత్వ భూములు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించుకున్న వారిపై హుడ్రా ద్వారా కొరడా ఝులిపించి ప్రభుత్వ ఆస్తులను, రహదారులను, చెరువులను కాపాడాలని వారు అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని హుజూర్‌నగర్ ప్రాంతాన్నికబ్జాల బారి నుంచి కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు దారా మనోహర్, క్రాంతి, చినరామయ్య, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో గుండె జబ్బులు, ఎముకల డాక్టర్స్‌ను నియమించాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో ఉన్న 100 పడకల ఏరియా ఆస ్పత్రిలో గుండె జబ్బుల, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్స్‌ను నియమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు అన్నారు. బుదవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 పడకలఆస ్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, ఇతర సిబ్బంది, సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. వైరల్ విష జ్వరాలు, కరోనా ఎఫెక్ట్ తర్వాత అనేక మంది గుండె జబ్బులతో చనిపోతున్నారని అలాగే రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి ఆర్థోపెడిక్ సర ్జన్ సేవలు అందుబాటులో లేవని, ప్రభుత్వం వెంటనే వైదు ్యలను నియమించాలని ఈ విషయంలో స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకొని ఆస ్పత్రిలో సమస్యలను

పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలోసిపిఎం జిల్లా నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, పాశం వెంకటనారాయణ, రేపాకుల మురళి, చిన్న వీరమల్లు, చింతకాయల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో పరిశుభ్రత పాటించాలి

- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు ఆగష్టు 28 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో బుధవారం అంగన్వాడి కేంద్రాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు పరిశుభ్రంగా ఉండాలని, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యం ప ట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, నాణ్యత గల ఆహారం పెట్టాలని కోరారు. తదుపరి గ్రామ పురవీధుల్లో శానిటేషన్, క్లోరినేషన్, ఫాగింగ్ కార్యక్రమాలను పరిశీలించారు. తదుపరి గ్రామ పంచాయితీ కార్యాలయంలో, స్థానిక పాఠశాల ను పరిశీలించారు. దోమలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ రషీద్‌తోపాటు పలు శాఖల సిబ ్బంది పాల్గొన్నారు.

కప్పలకుంటతండాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

మేళ్లచెరువు ఆగష్టు 28 ప్రభాతవార్త

మండలంలోని కప్పలకుంటతండాలో బుధవారం ఎంపివో తిరునగరు గోపి ఆధ్వర్యంలో అన్ని పుర వీధుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ము రికి కాలువల్లో దోమల నివారణకు దోమల మందులను పిచికారీ చేయించారు. అన్ని వీధుల్లో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. తండాల్లో జ్వరాలను అరిక ట్టాలని, పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలని ఎంపివో కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కొత్త ఉపేందర్‌తోపాటు పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

తహసిల్దార్ సురగి సైదులు

నేరేడుచర్ల ఆగష్టు 28 ప్రభాతవార్త

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు సూచించారు. ఆయన బుధవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం కింద 2020 సంవత్సరంలో ఓపెన్ ప్లాట్‌లకు రూ.1000లు, లే ఔట్లకు రూ.10 వేలు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారందరు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సిబ్బంది దరఖాస్తులను, స్థలాలను పరిశీలిస్తున్నందున దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు. దరఖాస్తుతోపాటు రిజిస్ట్రేషన్, డాక్యుమెంట్లు జిరాక్స్ కాపీలు మున్సిపాల్టీ పరిధిలోని వారు మున్సిపల్ కార్యాలయంలో, గ్రామపంచాయితీల పరిధిలోనివారు గ్రామ పంచాయితీలో సమర్పించాలని కోరారు. ఆయన వెంట ఆర్ఐ నర్సయ్య, మున్సిపాల్టీ సిబ్బంది సైదులుతదితరులు పాల్గొన్నారు.

కల్లూరు పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

నేరేడుచర్ల ఆగష్టు 28 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కల్లూరు ప్రాథమిక పాఠశాలలో రాపోలు నవీన్ విరాళంగా ఇవ్వగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్స్‌ను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటనర్సయ్య, క్లబ్ సభ్యుడు గంట రంగారెడ్డి, ఉపాధ్యాయులు రామారావు, వెంకటేశ్వర్లు, గ్రామ మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, తక్కెళ్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

శ్రీగణపతిస్వామి సన్నిధిన ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు ఆగష్టు 28 ప్రభాతవార్త

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో, రెయిన్ సిమెంట్ ప్రాం గణంలో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి దేవాలయంలో శ్రావణ బుధవారం సందర్భంగా సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

తీజ్ వేడుకలలో మాజీ ఎంపీపీ రేఖ

కొండమల్లేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామపంచాయతీ బుడ్డోనితండాలో మాజీ ఉపసర్పంచ్ ముడావత్ మంగ్యనాయక్ ఆధ్వర్యంలో బుధవారం తండాలో నిర్వహించిన తీజ్ వేడుకలలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ గిరిజన సాంప్రదాయ వస్త్రాలు ధరించి వేడుకలలో పాల్గొన్నారు. పెండ్లికాని ఆడపిల్లలు ఎంతో ఉత్సాహంగా చేసుకునే తీజ్ పండుగ చాలా సాంప్రదాయ బద్ధం అని మాజీ ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపీటీసీ రమావత్ రాణిరాజు, పాండు నాయక్, మాద్గుల యాదగిరి, వస్కుల బక్కలయ్య, కొడిదాల వెంకటయ్య, రమేష్, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు

సత్తుపల్లి,ఆగస్టు 28,ప్రభాతవార్త:

ఈ ఏడాది నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజులపాటు ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టినట్లు మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘాలు మరియు వాసవిక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తీర్మానించడం జరిగింది. పట్టణంలోని వర్తక సంఘం ఆవరణలో జరిగినటువంటి గణపతి నవరాత్రులకు సబంధించిన వివరాలనుమండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మంగళవారం పత్రికలకు వివరించారు. వచ్చే నెల 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు 15వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలను ఈ సమావేశంలో ఆర్యవైశ్యులు చర్చించుకున్నట్లు ఆయన తెలిపారు. 9 రోజుల పాటు జరిగే ఈ నవరాత్రుల కార్యక్రమంలో ప్రతి రోజు గణనాధుడిని రోజుకో అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ప్రతి రోజు రాత్రి సమయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేవని, ఈ ఏడాది నుండి ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు లేకుండా పూర్తిగా ఆధ్యాత్మిక కార్యక్రమంగా ఉత్సవాలు నిర్వహించాలని,ప్రతి రోజు రాత్రి 7.గంటల నుండి 9.30 నిమిషాలకు మహిళా భక్తులచే సామూహిక కుంకుమ పూజలు, పారాయణాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా విరాళాలు అందజేసే వారు ఉత్సవ కమిటీ కన్వీనర్ రతికంటి సత్యబాబుకు విరాళాలు అందజేయాల్సిందిగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ తెలిపారు.

చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలి

ఆటల పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:

విద్యార్థినులు విద్యతో పాటు ఆటల్లో కూడా రాణించి ఆ పాఠశాల గురువులు, తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ విద్యార్థులను కోరారు. సత్తుపల్లి బాలికల హైస్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి కూడా విద్యార్థులతో కబడ్డీలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. అనంతరం జరిగిఈన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాలికలు కూడా బాలురుతో ధీటుగా అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించుకోవాలని సూచించారు. చదువుతో పాటు బాలికలు ఆట పాటల్లో పాల్గొనడం మూలంగా దేహధారుడ్యం కలుగుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఆటల పోటీల్లో గెలుపు ఓటమిలు సహజమని, ఓటమి చెందామని నిరుత్సాహం చెందకుండా మళ్లీ గెలుపుకోసం ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, కల్లూమున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి,ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు,కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు కమల్‌పాషా, వినుకొండ కృష్ణ, పోలగట్ల చెన్నకేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పింగలిశామ్యుల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులు

పెనుబల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త

రుణమాఫీలో కుటుంబ నిర్ధారణ కాని రైతులు కుటుంబంలోని ఆధార్‌కార్డు, రేషన్ కార్డు తీసుకుని ఆయా గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులను కలిసి పత్రాలను సమర్పించాలని వ్యవసాయశాఖ అధికారి ఏవి ప్రసాదరావు తెలిపారు. ఉన్నతాధికారుల నుండి వ్యవసాయ అధికారులకు వచ్చిన జాబితాలో పేరున్న రైతు ఇంట్లో ఇద్దరి ఆధార్ కార్డులను తీసుకుని, ఇద్దరు వ్యవసాయ అధికారులను తప్పనిసరిగా వచ్చి అధికారులతో

ప్రభుత్వాసుపత్రిలో రోగులు పండ్లు పంపిణి

కల్లూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త

కల్లూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుముల రాము, సతీమణి తెలంగాణ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు రుక్మిణి ముద్దుల కుమార్తెలు నాగశ్రీ యాదవ్, నిరోషా యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సూచన మేరకు బుధవారం కల్లూరు బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఈఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మట్టా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు శ్రీకారం

తల్లాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త

రేషన్ కార్డులేక రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణకు తల్లాడ ఏఓ యం.డి. తాజుద్దీన్ గ్రామ సభలు ఏర్పాటు చేసి యాప్ ద్వారా వివరాలు సేకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం మండల పరిధిలోని తెలగారం గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి, అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో భాగంగా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నరేష్, త్రివేణి, మాధవి, పంచాయితీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి వార్త

అందుబాటులో యూరియా నిల్వలు

కొండమల్లేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులందరికి సరిపడా యూరియా నిల్వలు ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎర్రంశెట్టి జానకి రాములు అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీకి సంబంధించి రేషన్ కార్డు లేని రైతులు కుటుంబ సభ్యుల ధృవీకరణ కోసం ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం వ్యవసాయ అధికారులు గ్రామాలలోకి సర్వే కోసం వచ్చినప్పుడు ధృవ పత్రాలు అందజేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులు, పట్టా పాస్ పుస్తకాలు, బ్యాంక్ ఖాతాల ధృవీకరణ పత్రాలు ఇచ్చి సంతకం చేయాలని అన్నారు. రైతులు గ్రామాలలో ఉండి వ్యవసాయ అధికారులు సహకరించాలని కోరారు.

అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ

తుంగతుర్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డైనింగ్ హాల్‌కు, ప్రాథమిక పాఠశాలలో తరగతి గది నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేవారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ అండెం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అండెం మహేందర్ రెడ్డి తాను పుట్టి పెరిగిన గ్రామంలోని పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. ఈ మేరకు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అండెం ఫౌండేషన్ డైరెక్టర్లు అండెం వెంకట్ రెడ్డి, బద్ధం గౌతమ్ రెడ్డి, ఉపాధ్యాయులు సోమయ్య, దేవేందర్, నరేందర్, లక్ష్మి, రేణుక, గ్రామస్తులు కుంట దయాకర్, ఉప్పలయ్య, హరీష్, నారయ్య తదితరులు పాల్గొన్నారు.

పలువురిని ఆకట్టుకున్న విద్యార్థి

తల్లాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి కార్యక్రమంలో భాగంగా తల్లాడకు చెందిన ఓ చిన్నారి శ్రీకృష్ణుడి వేషధారణతో ఆకర్షణగా నిలిచాడు. చిన్ననాటి నుంచే కృష్ణాష్టమిని పురస్కరించుకుని విచిత్ర వేషధారణతో పాఠశాలకు హాజరై తోటి విద్యార్థులను ఆకర్షించడంతో పాటు దేవాలయానికి వెళ్ళి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.

గవర్నర్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పూర్తి

-అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గవర్నర్ పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జనగామ మండలంలోని ఓబుల్‌కేశ్వాపూర్‌లో పర్యటించనున్న సందర్భంగా బుధవారం సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన ప్రణాళికాబద్ధంగా కొనసాగేందుకు దేవాలయంలో, ఆడిటోరియంలో పనులు పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రగవర్నర్ నేడు (గురువారం) మధ్యాహ్నం ఒంటిగంటకు గ్రామానికి చేరుకుంటున్నందున కోలాట బృందంతో ఆలయంలోకి స్వాగతం ఉంటుందన్నారు. అనంతరం దేవాలయంలో దైవదర్శనం చేసుకుంటారని, ఈసందర్భంగా మొక్కలు నాటనున్నట్లు తెలియచేశారు. స్వయం సహాయక బృంద సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది, ఈకార్యక్రమంలో పాల్గొంటారని, గ్రామ ప్రొఫైల్ కూడా ఏర్పాటు చేస్తామ న్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో సరిత, పంచాయతీ అధికారిణి స్వరూప, డీఈవో కె.రాము, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి జయంతి, బీసీ సంక్షేమ అధికారి రవిందర్, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి స్ఫూర్తి కావాలి

-మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

జనగామ టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :

నేడు ప్రజాసమస్యల పరిష్కారానికి స్ఫూర్తి కావాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అన్నారు. సీపీఐ జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో నాటి కరెంటు మృతవీరుల సంస్మరణ సభ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సభలో మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజలపై ప్రభుత్వాలు అక్రమంగా భారాలు మోపడాన్ని ప్రభుత్వం కరెంటు కోతలతో ఇబ్బందులు పెడుతూనే మరోవైపు విపరీతంగా కరెంటు చార్జీలు పెంచిన దానికి నిరసనగా కమ్యునిస్టు పార్టీలు ఏకమై పెంచిన చార్జీలు తగ్గించాలని 2000, ఆగస్టు 28వ తేదీనాడు ఛలో హైదరాబాద్‌కు పిలుపునివ్వడంతో నాటి ప్రభుత్వం ఉద్యమకారులకు ఏకపక్షంగా పోలీసులు కాల్పులు జరపడంతో యువ కిశోరాలు అయిన కామ్రేడ్ బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ పోలీసు తూటాలకు బలై అక్కడికక్కడే మరణించారన్నారు. ఆ పోరాటంలో వందలాది మందికి గాయాలై తూటాలు తగిలి క్షతగాత్రులుగా ఆస్పత్రి పాలయ్యారని, నాటి మృతవీరుల పోరాట ఫలితంగా గత 20సంవత్సరాలుగా కరెంటు చార్జీలు పెంచకుండా ఆగాయని తెలిపారు. నాటి పోరాట ఫలితంతో సాధించిన విజయాలను స్మరించుకుంటూ నేటి పరిస్థితులకు అనుకూలంగా ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాట కర్తవ్యాలను ప్రజలు రూపొందించుకోవాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. సభలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ అనిల్, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మంగళంపల్లి జనార్దన్, జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ పైస రాములు, గొలనుకొండ నాగరాజు, ప్రభాకర్, తిప్పారపు తులసి తదితరులు పాల్గొన్నారు.

చిట్టిబాబుకు ఆర్థికసాయం అందజేత

బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

వీఎస్ఆర్ నగర్ గ్రామ నివాసి అయిన కాలియా చిట్టిబాబు భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ నాకుడు వెంకటచారి వారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి చిట్టిబాబుకు రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కట్కూరు, వీఆర్ఎస్ నగర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రాను గ్రామస్థాయిలో అమలుచేయాలి

పాలకుర్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

హైడ్రాను గ్రామస్థాయిలో అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకుడు జీడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా రమేష్‌రాజా మాట్లాడుతూ చెరువులు, కుంటలు, సహజ వనరుల పరిరక్షణ కోసం హైడ్రాను గ్రామస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని, రియల్‌ఎస్టేట్ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, చెరువులకు, కుంటలకు శాలిలైట్ సర్వేచేసి హద్దులు నిర్ణయించాలని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కబ్జాలు పెరిగాయని, ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల రక్షణకోసం పార్టీ పోరాటాలు నిర్వహించిందని, భవషనయత్‌లో పోరాటాలు తీవ్రతరం చేస్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మల్లన్న, పొలాస సోమన్న, దుస్సా శివప్రసాద్, కొనకటి కళింగరాజు తదితరులు పాల్గొన్నారు.

కవితకు బెయిల్ మంజూరుపట్ల హర్షం

పాలకుర్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా మండలకేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సుప్రీం ధర్మాసనం కవితకు బెయిల్ ఇవ్వడం సంతోషకరం అని, న్యాయం, ధర్మమే గెలిచిందన్నారు. తుది తీర్పులోనూ కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు తీర్పును కించపరిచేలా కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. చీకటి ఒప్పందాలు, మతలబులు సీఎం రేవంత్‌రెడ్డికి బాగా తెలుసునని, తాము ఉద్యమకారులం న్యాయబద్ధంగా పోరాడుతామని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో కడుదుల కరుణాకర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు పాము శ్రీను, పార్టీ ఉపాధ్యక్షులు ఎడవల్లి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్బాస్ అలీ, పాపారావు, శ్రీకాంత్, నాగేశ్వర, యాకూబ్, వెంకట్, శోభన్‌బాబు, శ్రీనివాస్, వాసు, పార్టీ నాయకులు యూత్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులకు జోహార్లు

బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

సీపీఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు విద్యుత్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ మాట్లాడుతూ ప్రజలపై ప్రభుత్వాలు అక్రమంగా భారాలు మోపడాన్ని ప్రభుత్వం కరెంటు కోతలతో ఇబ్బందులు పెడుతూనే మరోవైపు విపరీతంగా కరెంటు చార్జీలు పెంచిన దానికి నిరసనగా కమ్యునిస్టు పార్టీలు ఏకమై పెంచిన చార్జీలు తగ్గించాలని 2000, ఆగస్టు 28వ తేదీనాడు ఛలో హైదరాబాద్‌కు పిలుపునివ్వడంతో నాటి ప్రభుత్వం ఉద్యమకారులకు ఏకపక్షంగా పోలీసులు కాల్పులు జరపడంతో యువ కిశోరాలు అయిన కామ్రేడ్ బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ పోలీసు తూటాలకు బలై అమరులైనారని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రామగుండం అశోక్, తాడూ వెంకటప్ప, పొన్నాల రాజవ్వ, బడంగల్ బలరాములు, కంత్రి ఐలయ్య, సులోచన, కుమ్మరి గున్నమ్మ, కామిని మాధవి, అమ్రూజు లక్ష్మీనమ, మాచర్ల జయవ హమ్రూజు రామ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై దరఖాస్తుల స్వీకరణ

తరిగొప్పుల, ఆగస్టు 28 ప్రభాతవార్త :

రెండులక్షల పంట రుణం ఉన్న కుటుంబ సభ్యులు రేషన్‌కార్డు లేని రైతుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం సేకరించారు. మండల స్పెషల్ ఆఫీసర్ జనగామ డివిజన్ ఏడీఏ బీనా రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా రేషన్‌కార్డు గ్రూపింగ్ చేసి వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఈవో కమల తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి సాయం చేసిన కోడూరు శివకుమార్

బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మండలంలోని కొన్నె గ్రామంలో కరె వజ్రమ్మ-కొమురయ్య దంపతులు కుమార్తె అన్విక వివాహానికి కోడూరు శివకుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారికి పెళ్లి కానుకగా రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాల ఆగయ్య, పసుల సిద్దిరాములు, ఎంటె శ్రీనివాస్, కొండి ఉప్పల్‌రెడ్డి, మల్గ కిష్టయ్య, గొంగిడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలి

మొదటి పేజి తరువాయి

రోగులకు మెరుగైన నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖలో సమూల మార్పులు చేసిందని దానికి అనుగుణంగానే పేదలకు మెరుగైన, నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదనిజిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రాంతీయ ఆసు పత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన ఆసుపత్రిలోని ఓపి, చిన్నపిల్లల, కంటివిభాగం, ప్రసవాల గది, పురుష మహిళల వార్డులు, శస్త్ర చికిత్స విభాగం, డయాలసిస్ కేంద్రాన్నిపరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులతో మాట్లాడడంతో పాటు శానిటరీ, సెక్యూరిటీ అసుపత్రి వర్గాలతో మాట్లాడారు. ఆసుపత్రిపరిసరాల పరిశుభ్రతతో పాటు

శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూమంచి ప్రవర్తనతో రోగులు వారి బంధువులతో సౌమ్యంగా మాట్లాడాలన్నారు. డ్యూటీ సమయంలో డాక్టర్లతో పాటు సిబ్బందిఅందుబాటులో ఉండాలని రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో అవసరమైన డాక్టర్లు, సిబ్బంది, మందులకుఎలాంటి లోటు లేదని వాటిని వినియోగించుకొని ఎలాంటి సమస్యలు లేకుండా ఉన్న వనరులతో మంచిగా పనిచేయాలన్నారు. ఆసుపత్రిలో కాంట్రాక్ట్ అపరేషన్ల సంఖ్యను పెంచాలని, రోగులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఓపి రిజిస్టర్‌ని పరిశీలించిఏ రకాలు జబ్బుల వారు ఆసుపత్రికి వస్తున్నారని, వారికి అందిస్తున్న వైద్య సేవలు, మందులు తదితర వివరాలు అడిగి ఇటీవల నిర్వహించినఇంటింటి జ్వర సర్వే ప్రకారంగా ఆసుపత్రికి వచ్చే జ్వర రోగుల వివరాలతో పాటు ల్యాబ్ పరీక్షల ఫలితాలు ఎలా వస్తున్నాయి? ల్యాబ్ పరీక్షా ఫలితాలుఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. శానిటరీ వర్కర్లతో మాట్లాడుతూ రోజుకు మూడు సార్లు ఆసుపత్రులను గతంలోని తూడవాలని,ఎవరైనా సరిగా పనిచేయకుంటే తమ కార్యాలయంలో సెల్: 18004251442ఏర్పాటు చేసిన కాల్‌సెంట్‌కు ఫోన్ చేయాలన్నారు. ఎవరిపైనైనాఫిర్యాదులు వస్తే వాటిని పరిశీలించి వాస్తవాలు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. కాన్పుల వార్డులు పరిశీలించిన అయనప్రస్తవించిన బాలింతతో మాట్లాడి అడపిల్ల పుట్టిందని

అధైర పడోద్దని, వారికి సరైన విద్యనందిస్తే అన్ని రంగాలలో దూసుకూ పోతారన్నారు. ఎముల విభాగాన్ని పరిశీలించిన అయన శస్త్ర చికిత్స అనం తరం తన కాలులో రాడ్ తీసేందుకు తనకు అధార్‌కార్డు లేదని త్రిపురారం మండలకంపసాగర్ గ్రామానికి చెందిన లిఖిత్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా రేషన్‌కార్డులో పేరు నమోదు చేసి పంపించాలని అర్డీఓ శ్రీనివాస్‌రావుని అదేశించారు.విధుల్లో ఉన్న వైద్యులు అసుపత్రిలో చేరిన ప్రతి రోగి వివరాలను, చికిత్స వివరాలను తెలుసుకోవాలన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డితో కలిసి అసుపత్రించడానికి చేసిన కలెక్టర్‌తో డయాసిస్ విబాగాన్ని మొదటి అంతస్తులో నుండి కిందికి మార్చాలని కోరారు. అనంతరం నిర్మాణంలో ఉన్న అసుపత్రి నూతన భవనాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అసుపత్రి పర్యవేక్షక డాక్టర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన వైద్యుల సిబ్బంది సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అసుపత్రిలో వివిధ విభాగాలు పనిచేస్తున్న సిబ్బందితో పాటు, వైద్యుల వివరాలనుఅడిగి తెలుసుకొని అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతి రోజు శానిటరీ సిబ్బంది తప్పని సరిగా విధిలో ఉన్న డాక్టర్ సంతకం తీసుకోవాలన్నారు.సెక్యూరిటీ సిబ్బంది తమకే కేటాయించిన విధులను మాత్రమే చేయాలని ఇతర విధులకు వారిని వినియోగించవద్దన్నారు. ప్రాంతీయ అసుపత్రికివచ్చే రోగులను ప్రైవేట్ అసుపత్రులకు పంపించకుండా ఉన్న మంటలను వినియోగించుకొని వారికి వైద్య సేవలందించాలన్నారు. అరోగ్యశ్రీథకం అదాయాన్ని పెంచుకునేందుకు శస్త్ర చికిత్సలు చేయాలన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం సీజన్ వ్యాధులలోభాగంగా డెంగ్యూ, చికెన్ గున్యా వాటిపై అప్రమత్తంగా ఉండేలా అదేశాలిచ్చిందని, గ్రామస్థాయిలో అశాకార్యకర్తల నుండి జిజిహెచ్ వరకు అన్నిఅసుపత్రులలో అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామని, ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా చూడాలని, మెరుగైన వైద్య సేవలందించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇటీవల చేపట్టిన జ్వర సర్వేలో 2,200మంది జ్వరంతో బాధపడుతున్నట్లు తేలిందని, ఈ వారంలో వారందరికి పరీక్షలు నిర్వహించి మందులు, చికిత్స అందిస్తామన్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రసవ, డయాలసిస్ రోగులకు ఇబ్బంది కలగకుండా అంబులెన్స్ సౌకర్యం అందుబాటులోకి తీసుకరావాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు.వారి వెంట అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్, వైద్యులున్నారు.

నాగార్జునసాగర్ డ్యామ్‌కి మళ్లీ భారీగా వరద

10 గేట్లు ఎత్తివేత

నాగార్జునసాగర్ 28 ప్రభాతవార్త



కృష్ణానది పరివాహక ప్రాంతంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణానది మరోసారి వరద ఉధృతి పెరిగింది. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడంతో 24 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద ఉధృతి పెరిగింది. పరిస్థితిని గమనించిన నీటిపారుదల శాఖ అధికారులు శ్రీశైలం 10 గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జునసాగర్‌కు వరద పెరగడంతో 18 గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.

అదనపు బస్ సర్వీస్ నడుపుతున్న సూర్యాపేట డిపో

తిరుమలగిరి ప్రభాతవార్త:

సూర్యాపేట డిపేఓ నుండి అర్వపల్లి, నాగారం మండలాల మీదుగా తిరుమలగిరి మండల కేంద్రానికి అదనపు బస్సు సర్వీసును సూర్యాపేట డిపో అధికారులు బుధవరాం నఉండి నడుపుతుననఆనరు. అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి మండల పరిధిలోని ప్రయాణికుల సౌకర్యం కొరకు సూర్యాపేట కొత్త బస్ స్టేషన్ నుండి సూర్యాపేట డిపోకు చెందిన బస్సు సర్వీస్ రాత్రి 8 గంటలకు బయలు దేరుతుంది. తిరుమలగిరికి చేరుకునేసరికి రాత్రి 9:15 అవుతఉంది. తిరుమలగిరిలో రాత్రి స చేసి, మరుసటి రోజు ఉదయం 5:30 గంటలకు తిరుమలగిరి నఉండి బయలుదేరి వెళుతుంది. ఈ అవకాశమును తిరుమలిరి, నాగారం, అర్వపల్లి మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగస్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు.

పెరటి కోళ్ల పెంపకానికి కార్యాచరణ

మొదటి పేజి తరువాయి

పలు పథకాల కింద రఉణాలను తీసుకొని వ్యాపారాలను చేస్తూ ఆర్థిక పరిపుషిన సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెరటి కోళ్ల పెంపకం బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వము భావిస్తుంది. పెరటి కోల్ల పెంపకం రోజురోజుకు తగ్గుతుంది. పెరటి కోళ్ల పెంపకంతో ప్రయోజనాలు ఉండడంతో ప్రభుత్వము మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుంది. కోడి మాంసము, గుడ్లకు డిమాండ్ ఉంది. వీటిని తినే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఈ క్రమంలో పెరటి కోళ్ల పెంకము అవసరం. నాటు కోళ్ల పెంపకం చేపటిన ఆదాయ వనరులను పెంచేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లాకు యూనిట్లను కేటాయించారు. ఏఏ జిల్లాలో ఎన్ని యూనిట్లు లక్ష్యంగా పెరటి కోళ్ల పెంపకము చేపట్టాలో నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు పెరటి కోళ్ల పెంపకాన్ని సునాయాసంగా చేపట్టవచ్చు. అందుకు కావాల్సిన వనరులు అందుబాటులో ఉండడంతో పెరటి కోళ్ల పెంపకము సులభంగా ఉంటుంది. గడ్డి గింజలు, కీటకాలు, వానపాములను, తృణ ధాన్యాలను తింటాయి. వీటి మాంసంలో అధికంగా పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలఉ ఎంతగతానో ఉపయోగపడతాయి. గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల సభనయలతో కోళ్ల ఫారాలను క్రమక్రమంగా దశలవారీగా ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రైన్బో, కృషి బో, గ్రామ ప్రియ, కడకనాథ్, రాజశ్రీ, వనరాజా, శ్రీనిధి, గిరి రాజా, అసిల్ తదితర మేలు రకాలను అందజేయనున్నారు. అందుబాటులో ఉండకపోతే ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకునే అవకాశాన్ని కల్పించారు. ఒక్కొక్క కోడి పిల్ల ధర రూ.35. ఒకరోజు వయసు ఉన్న పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇందుకు ఒక్కొక్క సభ్యురాలికి రూ.లక్ష50వేలు

రుణాన్ని శ్రీనిధి కింద అందజేయనున్నారు. రుణ సౌకర్యం కల్పించేందుకుగాను లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతుందని అధికారులు తెలిపారు. పెరటి కోళ్లను వ్యవసాయ క్షేత్రాల్లో కాకుండా ఇంటి పెరట్లో పెంచుకునేలా అవకాశాన్ని కల్పించారు. 45 రోజులు కాగానే 200 గ్రాములు బరువు అవగానే విక్రయిస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సంబంధిత శాఖ అదికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. సూర్యాపేట జిల్లాలో 17,454 మహిళా సంఘాలు ఉండగా 1,81,403 మంది సభ్యులు ఉన్నారు. నల్గొండ జిల్లాలో 26,182 సంఘాలు ఉండగా 2,96,017 మంది సభ్యులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 14,841 సంఘాలు ఉండగా 1,55,786 మంది సభ్యులు ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉండగా 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. అన్నిచోట్ల పెరటి కోళ్ల పెంపకము చేసేందుకు అధికారులు కార్యాచరణను రూపొందించారు. ఆయా జిల్లాలకు స్వయం సహాయక సంఘాల ప్రకారము యూనిట్లను కేటాయించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. గ్రామాల్లో అధికారులు మహిళలకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పెరటి కోళ్ల పెంపక ప్రాధాన్యతను తెలియజేస్తున్నారు. 50 యూనిట్లకు ఒక్కొక్కటి రూ.855 చొప్పున రూ.4,250, కోళ్ల గూడుకు రూ.5,000, మేత, ఇతర ఖర్చులకు రూ.3వేలు, మొత్తంగా రూ.12,500 ఇవ్వనున్నారు. 100 యూనిట్లకు ఒక్కొక్కటి రూ.85 చొప్పున రూ.8,500 కోళ్ల గూడుకు రూ.7,500, మేత, ఇతర ఖర్చులకు రూ.6,000 మొత్తంగా రూ.22వేలు ఇవ్వనున్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తవగానే కేటాయించిన యూనిట్ల లక్ష్యం ప్రకారము పెరటి కోళ్ల పెంపకం ప్రారంభించనున్నారు. మేలు రకం జాతికి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వము అందజేస్తున్న ఆర్థిక చేయుటకు స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు పెరటి కోళ్ల పెంపకం మరింత అభివృద్ధి చెందుతుంది. మహిళా సమాఖ్యలను ప్రోత్సహించేలా, మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వము వారిని పలు పథకాల్లో ప్రాతినిధ్యము కల్పించడంతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతారు. ఏది ఏమైనాప్పటికీ గ్రామాణ ప్రాంతాలలో పెరటి కోళ్ల పెంపకము అవసరమని భావించిన ప్రభుత్వం అందుకు కావలసిన చర్యలను తీసుకుంటుంది.